


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 22-01-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 113 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఇంటింటికీ నిత్యావసరాల పంపిణీ

### రేషన్ వాహనాలను ప్రారంభించిన సీఎం జగన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటింటికీ నిత్యావసరాల పంపిణీకి ఉద్దేశించిన రేషన్ మొబైల్ వాహనాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన 2,500 తరువాయి 2లో..

## రాష్ట్రంలో నిత్యావసర సరుకుల పంపిణిలో నూతన శకం

### వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కురసాల కన్నబాబు



వార్త 8లో..

ప్రధాని మోదీ, ముఖ్యమంత్రులకు

## రెండో దశలో టీకా !



న్యూఢిల్లీ: ప్రధాని మోదీతో పాటు అన్ని రాష్ట్రాల సీఎంలు రెండో దశలో కోవిడ్ టీకా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రులతో జరిగిన సమావేశంలో మాట్లాడిన ప్రధాని మోదీ.. రాజకీయ వేత్తలతో పాటు 50 ఏళ్లు దాటిన వారు రెండవ రౌండ్‌లో టీకా తీసుకోవాలన్న సూచన చేశారు. తొలి తరువాయి 2లో..

పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే

## స్వీప్ చేస్తాం

### హైకోర్టు తీర్పు పై సుప్రీంకు వెళ్తాం

ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి: పంచాయతీ ఎన్నికల అంశంలో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. కరోనా నేపథ్యంలో ప్రజారోగ్యం కోసమే ఈ ఎన్నికలను వాయిదా వేయాలని చెబుతున్నామన్నారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. పంచాయతీ తరువాయి 2లో..

## ఇబ్బంది లేకుండా ఎన్నికలు నిర్వహించండి

### పంచాయతీ ఎన్నికలు, ప్రజారోగ్యం రెండూ ముఖ్యమేనని ధర్మాసనం స్పష్టం





అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికల ఉత్కంఠకు తెరపడింది. ఎన్నికలకు సంబంధించి హైకోర్టు గురువారం ఉదయం కీలక తీర్పు వెలువరించింది. ఎస్ఈసీ అప్పీల్‌పై ధర్మాసనం ఎదుట రెండ్రోజుల క్రితం వాదనలు ముగియగా.. జడ్జిమెంట్ రిజర్వ్ చేసిన హైకోర్టు ఇవాళ తీర్పు ప్రకటించింది. ఇబ్బంది లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది.

పంచాయతీ ఎన్నికలు, ప్రజారోగ్యం రెండూ ముఖ్యమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎస్ఈసీ వేసిన రిట్ అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికలు ఆపడానికి సహేతు కారణాలు లేవని పేర్కొంది. "రాజ్యాంగంలోని 9, 9ఏ షెడ్యూల్ ప్రకారం కాల పరిమితిలోగా ఎన్నికల నిర్వహణ తప్పనిసరి. తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కు ప్రజలకు ఉంటుంది. ఎన్నికలు ఎలా నిర్వహించాలన్న అంతిమ నిర్ణయం ఎన్నికల కమిషన్ దే. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఎలాంటి అధికారాలు ఉన్నాయో రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కూ అలాంటి అధికారాలు ఉన్నాయి. సింగిల్ బెంచ్ తీర్పు ప్రాథమిక సూత్రాలకు భిన్నంగా ఉంది. ఎన్నికల కమిషన్‌కు దురుద్దేశాలు ఆపాదించడం సరికాదు. స్థానిక ఎన్నికలు జరిగితే ఎన్నికైన ప్రజాప్రతినిధులు వ్యాక్సినేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తారు. వ్యాక్సినేషన్ పేరుతో ప్రభుత్వం ఎన్నికలు వాయిదా వేయాలని కోరడంలో సహేతుకంలేదు. మూడో దశలో భారీ సంఖ్యలో వ్యాక్సినేషన్ ఇవ్వాల్సి ఉన్నందున ఈలోపు ఎన్నికల నిర్వహణ సబబే" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అమెరికాతో పాటు మనదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించిన అంశాన్ని గుర్తు చేసింది.

**షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తాం : ఎస్ఈసీ**

హైకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ స్పష్టం చేశారు. త్వరలో సీఎస్, డీజీపీ, కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సహకరిస్తామని ప్రభుత్వం కోర్టుకు తెలిపిందని ఎస్ఈసీ వెల్లడించారు. వచ్చే నెల 5, 9, 13, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు.

**స్థానిక ఎన్నికలపై ఆది నుంచి వివాదాలే..**

రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వానికి మధ్య స్థానిక సంస్థల ఎన్నికల పంచాయతీ తరువాయి 7లో..






# ప్రజా నాయకులను అరెస్టు చేస్తే తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ పెరుగుతోంది

## కళా వెంకట్రావు అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ : హుకుంపేట



పాడేరు : హుకుంపేట మండలం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రివర్యులు కళా వెంకట్రావు అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో చేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అక్రమ అరెస్టులు చేస్తోందని అక్రమ అరెస్టులు చేయడం వల్ల తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులను అక్రమ అరెస్టులతో గొంతు నొక్కాలని ప్రభుత్వం చూస్తోందని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామని రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధ పరిపాలన జరగటం లేదని ఇష్ట రాజ్యపరిపాలన జరుగుతుందని వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని తెలుగుదేశం పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను ఆపాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని గాలివదిలిన జగన్మోహన్ రెడ్డి పరిపాలన జరుగుతోందని ఈ ప్రభుత్వ విధానాలు చూస్తుంటే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కన్నా తెలుగుదేశం పార్టీ నాయకులను ఏదోరకంగా ఇబ్బంది పెట్టాలని ఆలోచనలోనే ఈ ప్రభుత్వం ఉందని ప్రజాస్వామ్య పాలన లో పోలీసులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించ కూడదని కళావెంకట్రావు ను అరెస్టు చేసే ముందు కనీసం ఒక నోటీసు కూడా ఇవ్వలేదని పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే పోలీసు వ్యవస్థ మీద ప్రజల్లో నమ్మకం పోతుందని వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రంలో ఏదో ఒకచోట ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయని గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు అన్ని గిరిజనలతోనే భర్తీ చేస్తామని ప్రభుత్వం ఒక మాట చెప్పలేక పోతుందని ఓట్లేసి గెలిపించిన గిరిజనులకు ద్రోహం చేసే విధంగానే ప్రభుత్వ తీరు ఉందని గిరిజన ప్రాంత ప్రజల మీద అభివృద్ధి మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 89 జీవో ఎందుకు ఇచ్చారు స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇంకా ఎందుకు ఇవ్వలేదు జీవో నెంబర్ 3 చట్టబద్ధత కనీసం కేంద్రం దృష్టికి ఈ ప్రభుత్వం ఎందుకు తీసుకుని వెళ్ళలేదు గిరిజన ప్రాంతంలో తొలగించిన గిరిజన జి ఎన్ ఎమ్ లను ఎందుకు కొనసాగించడం లేదు ఐటీడీఏ ద్వారా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో చదువుతున్న గిరిజన విద్యార్థులను ఎందుకు కొనసాగించడం లేదు గిరిజనులు పండించే పంటలకు కాఫీ ఇతర పంటలకు మద్దతు ధర ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేదు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు (సిపిఎస్) రద్దు చేస్తామన్నారు. ఎందుకు రద్దు చేయలేదు.

గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది అందుకే గిరిజన ప్రాంతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అందరు కూడా ఆలోచించాలని రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి తెలుగుదేశం ఏవిధంగా ప్రజలు నిర్ణయం తీసుకుంటారని తెలుగుదేశం పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను ఇప్పటికైనా ఆపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ రాస్తారోకో కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జి. సి. సి చైర్మన్ లక్ష్మణుడు. వెంకటరమణ. అధ్యక్షులు తులసి రావు. సూర్యకాంతం. సత్యవతి. మాజీ జెడ్పిటిసి ప్రేమకర్ రావు. పాంగీ పాండు రంగ స్వామి. బొడ్డ విజయలక్ష్మి. కామేశ్వరరావు. (టీఎన్ఎస్ఎఫ్) అరకు పార్లమెంటరీ అధ్యక్షులు తమర్ల సత్యనారాయణ. బోడ్డ శ్యాము. రాంబాబు. బాబ్జీ. నాయుడు. సాగర్. మురళి. అధిక సంఖ్యలో పాల్గొన్నారు

---

మొదటి పేజీ తరువాయి

# ఇంటింటికీ నిత్యావసరాల పంపిణీ



వాహనాలకు విజయవాడలోని బెంజి సర్కిల్‌లో సీఎం జెండా ఊపారు. వీటితోపాటు మళ్లీ, మళ్లీ ఉపయోగించుకునేందుకు వీలున్న సంచులను కార్డుదారులకు ఉచితంగా అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,260 వాహనాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, ఈబీసీ కార్పొరేషన్ల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. రూ.539 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేశారు. ఒక్కో వాహనం విలువ రూ.5,81,000 ఉండగా.. రాయితీగా వివిధ కార్పొరేషన్ల నుంచి రూ.3,48,600 చొప్పున అందిస్తుండగా లబ్ధిదారుడు రూ.58,119 చెల్లించాలి. మిగిలిన రూ.1,74,357ను లబ్ధిదారు పేరిట బ్యాంకు నుంచి రుణం మంజూరు చేస్తున్నారు. ఈ వాహనాలను వాడుకున్నందుకు పౌర సరఫరాల సంస్థ ప్రతి నెలా అద్దె చెల్లిస్తుంది.

'మొబైల్ వాహనం ద్వారా రోజుకు 90 కార్డులకు తగ్గకుండా 18 రోజులపాటు కార్డుదారులకు పంపిణీ చేయాలి. అందులో ఉండే ఎలక్ట్రానిక్ తూకం ద్వారా కచ్చితత్వంతో సరకులు ఇవ్వాలి. ప్రతి బియ్యం సంచికి యూనిక్ కోడ్, సీలు వేయడంతోపాటు ఆన్‌లైన్ ట్రాకింగ్, జీపీఎస్ అమర్చుతారు. వీటి ద్వారా పంపిణీ వివరాలు రియల్ టైమ్‌లో తెలుసుకోవచ్చు. వాలంటీర్ల ద్వారా కార్డుదారుల బయోమెట్రిక్ పరికరాల్లో ఇళ్లవద్దే వేలిముద్రలు తీసుకుని నిత్యావసరాలను ఇస్తాం' అని పౌర సరఫరాలశాఖ వివరించింది. '2020 జూన్ నుంచి ఇప్పటి వరకు కొత్తగా 4.93 లక్షల బియ్యం కార్డులు అందించాం. 17.08 లక్షల కార్డుల్లో సభ్యుల పేర్లను చేర్చాం. 4.38 లక్షల కార్డుల్ని విభజించాం' అని ఓ ప్రకటనలో పేర్కొంది.





---

## అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిర నిర్మాణ నిధి సమర్పణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొవాలి



గాజువాక : అయోధ్య శ్రీరామజన్మభూమి మందిర నిర్మాణ నిధి సమర్పణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొవాలని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు పిలుపునిచ్చారు. గురువారం 67వ వార్డు కొత్త గాజువాక, గణేష్ నగర్ లో వార్డుఅధ్యక్షులు, కో కన్వీనర్ గూటూరు శంకరరావు ఆధ్వర్యంలో బీజేపి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి. నరసింగరావు ముఖ్య అతిదిగా పాల్గొని శోభా యాత్ర ప్రారంభించారు. ఆర్ ఎస్ ఎస్ సీనియర్ నాయకులు నగిరెడ్డి. విజయకుమార్ అయోధ్య శ్రీ రామజన్మభూమి ఆలయ నిర్మాణ నిధికి 10 వేల రూపాయల చెక్కును కరణంరెడ్డి నరసింగరావు చేతులమీదుగా అందజేసి,రసీదు తీసుకు న్నారు. ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ అయోధ్య శ్రీరామజన్మభూమి మందిర నిర్మాణ నిధి సమర్పణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ అవగాహణ కల్పించడం కోసం శోభా యాత్ర రేపు ఉదయం కొత్త గాజువాక పెట్రోలు బంకు నుండి 9.30ని.లకు ప్రారంబమై పాతగాజువాక కూడలి వరకు కొనసాగుతుందని, పార్టీలకు, కులమతాలకు అతీతంగా జరిగే ఈయాత్రలో భారతీయులందరూ పాల్గోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 67వ వార్డు జనసేన కార్పొరేటర్ అభ్యర్ది గోపి, నాయకులు అప్పారావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అధీప్‌రాజు కు కృత్ఞతలు తెలిపిన మైనారిటీస్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు



కంచరపాలెం : ఎమ్మెల్యే అదీప్ రాజు కు మైనారిటీ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే అదీప్ రాజు కార్యాలయం లో కలిసి కృత్ఞతలు తెలిపారు . జీవీఎంసీ 88 వ వార్డు పరిది అహ్మద్ నగర్ గవర జగ్గయ్య పాలెం వద్ద ముస్లిం మైనారిటీ లకు సంబందించి సమస్యాత్మక స్థల సమస్య పరిష్కరించాలని కోరుతూ గతంలో కలసి వినతి పత్రం అందజేసిన సొసైటీ సభ్యులు ఈవిషయమై ఎమ్మెల్యే అదీప్ రాజు చేస్తున్న కృషికి కృత్ఞతలు తెలిపారు . ఈసందర్భంగా మైనారిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎం .ఏ సుభాన్ మాట్లాడుతూ జీవీఎంసీ 88 వ వార్డు పరిది అహ్మద్ నగర్ వద్ద ముస్లిం మైనారిటీ లకు చెందిన 9 .68 ఎకరాల విస్తిరణలో ఉన్న సుమారు 200 ప్లాట్లు 2006 ఎక్విజేషన్ పేరిట ఎ .పి.ఐ .ఐ .సి స్వాదీనం చేసుకునేందుకు ప్రయత్నం చేయడంతో ముస్లిం కుటుంబాలు నష్ట పోతున్నారని అప్పటి అదికారులకు సమస్యను వివరించిన వారు స్పందించలేదని దింతో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు చొరవతో గత ఏడాది సెప్టెంబర్ నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కలసి సమస్యను వివరించమని తెలిపారు .ఎక్విజేషన్ లో ముస్లిం మైనారిటీ స్థలం మినహాయించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే అదీప్ రాజు హామీ ఇచ్చినట్లు తెలిపారు . గత 15 సంవత్సరాల నుండి అయోమయ స్థితిలో ఉన్న ఇంటి స్థలాల విషయం ఇప్పుడు కొలిక్కి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

కార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు నూర్ అహ్మద్ , సహాయక కార్యదర్శి అబ్దుల్ నయుమ్ , కోశాదికారి మహబూబ్ బాషా , సభ్యులు ఇషాక్ హుస్సేన్ , దివాన్ జీ తదితరులు పాల్గున్నారు.

## అయోధ్య శ్రీ రామమందిర నిర్మాణ నిధి సమర్పణలో అందరూ భాగస్వామ్యం కావాలి



ములగాడ: అయోధ్య శ్రీ రామమందిర నిర్మాణ నిధి సమర్పణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విశాఖ పార్లమెంట్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు కోరారు.

అయోధ్యలో రామమందిర నిర్మాణం నిధి సమర్పణలో భాగంగా గురువారం 59వ వార్డులో బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి పొలిమేర హరిత ఆధ్వర్యంలో ఇంటింటా నిది సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిధి సమర్పణలో భాగస్వామ్యం అయ్యేవారిని, వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నమని, ఇలాగే ప్రతి ఒక్క భారతీయుడు అయోధ్య రామమందిర నిర్మాణంలో భాగం కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి దళిత మోర్చా నాయకులు కొక్కిలిగడ్డ విజయబాబు, కౌలూరు గురుమూర్తి పొలిమేర ఉమా దేవి , పొలిమేర దేవమణి పసుపులేటి పద్మ నాగమణి సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

## నేడు విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ

### జిల్లా కలెక్టర్ జె.నివాస్

శ్రీకాకుళం : విభిన్న ప్రతిభావంతులకు, వయోవృధ్ధులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని ఈ రోజు జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.నివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం 80 ఫీట్ రోడ్డులో గల ఆనందమయి కన్వెన్షన్ హాల్ లో శుక్ర వారం ఉదయం 9 గం.లకు ఉప ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కేంద్ర న్యాయ శాఖామాత్యులు తవార్ చంద్ గెహ్లాట్ (Minister for Social Justice & Empowerment, Government of India) వీడియో కాన్ఫరెన్సు ద్వారా (సామాజిక్ అధికారిత శివిర్) విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ సదరు ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

నాతవరం : జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా నాతవరం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం వారందరికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు పి.రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ఆదినారాయణ, సంజీవి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




## ప్రధాని మోదీ, ముఖ్యమంత్రులకు రెండో దశలో టీకా !

దశలో కేవలం ఫ్రంట్‌లైన్, హెల్త్ వర్కర్లకు మాత్రమే టీకా వేస్తున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో టీకా పంపిణీ జోరుగా సాగుతోంది. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు సుమారు 7.86 లక్షల హెల్త్ కేర్ వర్కర్లు టీకాలు వేసుకున్నట్లు కేంద్రం పేర్కొన్నది.

## పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే స్వీప్ చేస్తాం

ఎన్నికలు నిర్వహిస్తే స్వీప్ చేస్తామని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాల్లో లోపాలు ఎత్తిచూపాలని చూస్తున్నారని తెదేపా నేతలను ఉద్దేశించి విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో లోపాలు కనపడనందున సీఎంపై ఉక్రోశంతో ఆ పార్టీ అధినేత చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కళా వెంకట్రావును పోలీసులు అరెస్ట్ చేయలేదని.. ఎంపీ విజయసాయిరెడ్డి వాహనంపై జరిగిన దాడి కేసులో 41ఏ సీఆర్‌పీసీ నోటీసు ఇవ్వడానికి పిలిచారని చెప్పారు. నోటీసు ఇచ్చి సంతకం తీసుకుని ఆయన్ను ఇంటికి పంపారన్నారు.

## నేడు పరవాడలో అక్కులుమ్మ తల్లి తీర్థం

పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల అక్కులుమ్మతల్లి తీర్ధం నేడు అంగరంఘ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసామనీ కమిటి సభ్యులు గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం అమ్మ వారి అలయం వద్ద బారీ అన్నసమారాదనను ఏర్పాటు చేస్తామనీ ఈ అన్న సమారాదనలో చుట్టప్రక్కల ప్రజలుఅందరూ పాల్గోనీ అమ్మ వారి ప్రసాదమును స్వీకరించాలనీ కోరారు. అనంతరము సాయంత్రము గుడివద్ద పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటుచేస్తామనీ గ్రామంలోగల పురప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గోనీ విజయవంతము చేయాలని కమిటీ సభ్యులు కోరారు.



# పోలీసులు అక్రమ అరెస్టులు అరికట్టాలి

## - మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



పాడేరు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కళా వెంకట్రావును కక్షపూరితంగా అక్రమ అరెస్టు చేసారని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బుధవారం రాత్రి భోజనం చేస్తున్నాటువంటి కళా వెంకటరావును అక్రమ అరెస్టు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకులు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్రమంతా ఉద్య మాలు చేపడతామనడంతో విడుదల చేశారన్నారు. రాష్ట్రంలో 140 దేవాలయాలకు పైగా దాడులు జరిగితే కనీసం స్పందించని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి టిడిపి నాయకులను టార్గెట్గా పెట్టుకుని కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. జరుగుతున్న దాడులనుద్దేశించి మాట్లాడిన కళా వెంకటరావు ను అక్రమ అరెస్ట్ చెయ్యడం ఎంతవరకు సమంజసమని ఆమె తెలిపారు. ప్రజలకు మద్దతుగా ఉన్న ప్రతి టిడిపి నాయకులకు వైసీపీ అక్రమ అరెస్టులకు తెరతీసింది అన్నారు.ఏది ఏమైనా రాష్ట్రంలో సాగుతున్న రాక్షసపాలనకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజాలపక్షణ ఉండి పోరాటాలు సాగిస్తామని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో...

సీనియర్ నాయకులు చీకటి మధు, యువ నాయకులు కోడా .వెంకట సురేష్ కుమార్, శివ, జ్యోతి కిరణ్, కూడ రామ్ నాయుడు, కొట్ట. గుల్లి రమేష్ నాయుడు, మధు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా తో
# ఏయూ విశ్రాంత ఉద్యోగి మృతి



ఏయూ : ఆంధ్రా యూనివర్సిటీ విశ్రాంత ఉద్యోగి బొడ్డేపల్లి దాలినాయుడు కరోనా తో మృతి చెందారు. అయన వర్సిటీ లోని వివిధ విభాగాల్లో పనిచేసి లైబ్రెరియన్ గా పనిచేస్తూ పదవీ విరమణ చెందారు. దాలినాయుడు భార్య విజయలక్ష్మి. కుమారుడు నవీన్ బాబు, కుమార్తె నవత. అయన మృతి తీరని లోటని అయన కుటుంభ సభ్యులు బిఎన్.అప్పారావు, బి.శ్యామలరావు, బి. నారాయణరావులు పేర్కొన్నారు.

## హిందూపురంలోని ఆశ్రమానికి
# బియ్యం, వస్త్రాలు అందజేసిన వివేకానంద సంస్థ..



విశాఖపట్నం : వన్టౌన్లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ.. సేవా కార్య క్రమాలను మరింత విస్తృతం చేసింది.

అనంతపురం జిల్లా, హిందూ పురంలో ఉన్న..శ్రీ సాయి సదన్ ఆనంద ఆశ్రమంలోని వృద్ధుల కోసం బియ్యం బస్తాలు, వస్త్రాలు అందజేసింది.

సేవే పరమావధిగా, నిరి ్వరామంగా, నిరంత రాయంగా.. సేవా కార్య క్రమాలను కొనసాగి స్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.

# రక్తధాన శిబిరాన్ని జయప్రదం చేయాలి



## వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ యువజన విభాగం కార్యదర్శి పలకా రవి

అనకాపల్లి : పట్టణంలో శుక్రవారం శాసనసభ్యులు గుడి వాడ అమర్నాథ్ జన్మదిన సందర్భంగా జరిగే రక్తధాన శిభిరాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ యువజన విభాగం కార్యదర్శి పలకా రవి విజ్ఞప్తి చేసారు. ఆయన ఒక ప్రకటన విడుతల చేస్తూ పుట్టిన రోజు వేడుకలను సేవా కార్యమ్రకాలు ద్వారా ఘనంగా నిర్వహించడం జరుగు తుందన్నారు.

రక్తధానం మరొకరికి ప్రాణ దానం కావడం వలన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తధానం చేయాలని కోరారు.

ఉదయం నుండి రక్తదాన శిభిరం ప్రారంభమవు తుందన్నారు.

## శ్రీ రాముని జన్మభూమి అయోధ్యలో రామమందిరం ఉండాలనేది
# కోట్లాది మంది హిందువుల అభిమతం



విశాఖపట్నం : శ్రీ రాముని జన్మభూమి అయోధ్యలో రామ మందిరం ఉండాలనేది కోట్లాది మంది హిందువుల అభిమతమని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు అన్నారు. గురువారం జీవీఎంసీ 32వ వార్డ్ లో శ్రీరామ జన్మభూమి మందిర నిర్మాణ నిధి సమర్పణ కార్యక్రమంలో ఇతర నేతలతో కలిసి విరాళాలను సేకరించారు.

వార్డు లో ని అన్నిమతాల ప్రజలు శ్రీరామునికి విరాళాలు అందచేసినట్లు నాగరాజు తెలిపారు.పన్నెండు వేలు రెండు వందల ముప్పై రూపాయలు ప్రజలు విరాళాలుగా ఇచ్చారని తెలిపారు. నాగరాజువెంట వార్డ్ బీజేపీ ప్రెసిడెంట్ వీరభద్రరావు, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త కొప్పుల రామ్ కుమార్, ఆర్ఎస్ఎస్ కార్యవాహ రవీంద్రబాబు,బీజేపీ నాయకులు బుద్ధా లక్ష్మీనారాయణ ,ఎమ్.శాలివాహన,ట్రస్ట్ సభ్యులు నీలబాలు, రమేష్ తదితరులు విరాళాల సేకరణలో పాల్గొన్నారు.

# ప్రారంభం కాని కొయ్యూరు నూతన ఎంపీడీవో కార్యాలయం




కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసు కున్న నూతన ఎంపిడిఒ కార్యాలయ భవనం ప్రారంభానికి నోచుకోలేదు. 2017లో భవన నిర్మాణం ప్రారంభించారు. అయితే నిర్మాణం పూర్తయి ఏడాది కావస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. భవన నిర్మాణం పూర్తయినా ఇంకా ప్రారంభం కాకపోవడానికి కారణం ఏమిటా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. నూతన భవనం ప్రారంభిస్తే ప్రజలకు కూడా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

# క్రమశిక్షణకు మారుపేరైన బీజేపీని విమర్శించడం తగదు

## బీజేపీ అధ్యక్షులు రవీంద్ర మేడపాటి



విశాఖపట్నం : శ్రీ రాముని విగ్రహానికి రక్షణ కల్పించలేని ప్రభుత్వం రామరాజ్యాన్ని తలపించేలా పాలన చేస్తుందని గొప్పలు పోవడం, ఏ పార్టీలో వున్నాడో ఓట్లేసిన ప్రజలకు క్లారిటీ ఇవ్వలేక కుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్న వాసుపల్లి గణేష్ కుమార్ సిద్ధాంతానికి, క్రమశిక్షణకు మారుపేరైన బీజేపీని విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించడంలా ఉందని బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అన్నారు.

దేవాలయాలకు రక్షణ కల్పించలేకుండా, నిందితులను పట్టుకోలేకుండా చివరా ఖరుకు పోలీసులను ఇష్టారాజ్యంగా, వైస్సార్సీపీ కార్యకర్త లుగా వాడుకుంటూ ఐపిఎస్ అధికారులతో కూడా విచక్షణా రహితంగా వ్యవహరిస్తూ పోలీస్ వ్యవస్థ స్వాభిమానాన్ని పార్టీకి తాకట్టు పెట్టిన చందాన వ్యవహరిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడానికి మాత్రమే బీజేపీపై బురద జల్లే కార్యక్రమం చేపట్టిందని రవీంద్ర విమర్శించారు. జాతీయ స్వాభి మాన పునఃప్రతిష్ఠకు, హిందూ దేవాలయాల రక్షణకు, హిందూ ధర్మం ఆధారంగా విరాజిల్లుతున్న భారతదేశ సంస్కృతి సంప్రదా యాలకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి, గౌరవప్రతిష్టలు కల్పించడంలో ముఖ్య పాత్ర వహించిన పార్టీ బీజేపీ అని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సొంత ఇల్లు ఉండాలనే గొప్ప ఉద్దేశంతో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంపై స్టిక్కర్లను అతికించి సొంత డబ్బా కొట్టుకున్న చంద్ర బాబును ఆదర్శంగా తీసుకున్న వైస్సార్సీపీ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, అరాచక పాలనకు కేరాఫ్ అడ్రసుగా మారిన ఈ పాలకులకు ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకం వున్నా, ప్రజాక్షేత్రంలో ఓటర్ దేవుళ్ళు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్న ఇంగితజ్ఞానం ఏమాత్రం వున్నా వాసుపల్లి గణేష్ కుమార్ తన శాసన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి మాట్లాడాలని రవీంద్ర అన్నారు.

# పోటీల వల్ల ప్రతిభ రాణిస్తుంది



ములగాడ : వివిధ రకాల పోటీలలో పాల్గొనడం ద్వారా ప్రతిభను రాణింపజేసుకోవచ్చని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నూతన విద్యార్థినులకు పాటల పోటీలను గురువారం నిర్వంచారు. ఈ పోటీలు ఆమె ప్రారంభిస్తూ

- లలిత కళలలో పాటలకు, సంగీతానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు . దేశ భక్తి ని రగిలించడంలో, సామాజిక చైతన్యాన్ని కలిగించడంలో , మనసుకు ఉల్లాసాన్ని కలిగించడంలో పాటలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం విద్యార్థినులు ఒంటరి (సోలో) గాను, బృందాలు గాను పాటలను ఆలపించి, ఆహుతులను అలరిం చారు. ఈ పోటీలలో సబిత, కరుణ, సౌమ్య బషీరా, తమన్నా, కుసుమ, కాలేశ్వరి, నవ్య, వైష్ణవి ప్రతిభ కనబర్చారు.

అధ్యాపకులు జయశ్రీ,అనసూయ దేవి, న్యాయ నిర్ణేతలుగా వ్యవహ రించారు. కార్యక్రమ నిర్వాహకులను, న్యాయ నిర్ణేతలను, పాల్గొన్న విద్యార్థినిలను ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

# ఘనంగా రెడ్డివారి గుండాలమ్మతీర్థం





పరవాడ : మండలకేంద్రమైన పరవాడలో గల రెడ్డివారి గుండాలమ్మ తీర్ధ మహోత్సవము గురు వారము అంగరంఘవైభవంగా జరిగింది. భక్తులు వేకువజామునుండే గుడివద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైసిపి మండల పార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,వైసిపి జడ్పిటిసి అభ్యర్ధి పి.యస్ రాజు, రెడ్డిశ్రీనువాసురావు, పైల రామ చంద్రరావు, పోతల అప్పల నాయుడు, బండారు రామారావు, గొర్లి గోపి, రెడ్డి ఎర్ని నాయుడు, చీపురు పల్లి సన్యాశిరావు తథితర్లు అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరము అలయం వద్ద భారీ అన్న సమారాధన జరిగింది. ఈఅన్నసమారాధనను వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు చేతులు మీదగా ప్రారంభించారు. ఈ అన్నసమారాధనకు భక్తులు వద్దనుండి విశేషస్పందన లభించింది. చుట్టుప్రక్కల గల ప్రజలు అందరూ ఈ అన్నసమారాధనలో పాల్గొని అమ్మవారి ప్రసాదము స్వీకరించారు. అనంతరము వక్తులు మాట్లాడుతూ రెడ్డివారి తీర్ధమహోత్సవము సందర్భంగా అన్న సమారాధనను ఏర్పాటు చేయడము ఏంతో శుభపరిణమం అని తెలిపారు. సాయంత్రము చిడితలు,చిటికెల భజనలు పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఏంతగానో అకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో....

భక్తులుమరియు రెడ్డివారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఘనంగా కాకి అప్పన్న 'పరస' మహోత్సవం



ములగాడ: మల్కాపురం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంభ ఆలయ ప్రాంగణంలో కీ.. శే..కాకి అప్పన్న జాపకార్థం "పరస" మహోత్సవం ఘనంగా జరుగనుంది. శుక్రవారం జరగనున్న ఈ పరస మహోత్సవానికి పరిసరప్రాంత ప్రజలు తరలిరావాలని శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు పొందాలని, నిర్వా హకులు, తెదేపా సీనియర్ నాయకులు కాకి పొలిరెడ్డి కోరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా జనవరి 22వ తేదీన తన తాతగారైన కీ.శే.కాకి అప్పన్న పేరు మీదుగా "పరస" మహోత్సవాన్ని తమ కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో అత్యంత పేరు గాంచిన ఈ కాకి అప్పన్న పరస మహోత్సవానికి వచ్చే ప్రజలకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరస సందర్భంగా శ్రీశ్రీశ్రీ మరిడిమాంభ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారికి నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనాలని, అమ్మవారి అశీస్సులు పొందాలని కోరారు. పరస సందర్భంగా అనేక సాంస్కృతిక, జానపద, సినీ తదితర కార్యక్రమాలతో పాటు వివిద రకాల స్టాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పరసలో పాల్గొనే భక్తులు, ప్రజలు తప్పకుండా మాస్కులు ధరించాలని, శానిటైజర్తో చేతులు శుభ్రపర్చుకోవాలని, భౌతిక దూరాన్ని పాటించి కార్యమ్రాన్ని దిగ్విజయం చేయాలని కాకి పొలిరెడ్డి కోరారు.

# అమర్ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలి

## వైసీపీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గంలో 22న జరిగే శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని, పట్టణ వైసీపీ అద్యక్షులు మందపాటి జానకిరామరాజు కోరారు. ఆయన స్దానిక విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు రింగ్రోడ్లోనే పార్టీ కార్యాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేక్ కటింగ్ అనంతరం పేదలకు రక్తదానం, వస్త్రదానం నిర్వహిస్తామన్నారు. వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పట్టణంలో వివిధ చోట్ల జరిగే పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడం జరుగుతుంద న్నారు. ముఖ్య అతిధు లుగా పార్టీ నాయకులు పాల్గొం టారని తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### సవాళ్ల దారి!

అగ్రరాజ్యం అమెరికా 46వ అధ్యక్షుడిగా జో బైడెన్ పదవీ ప్రమాణం చేశారు. చరిత్రలో మున్నెన్నడూ లేని అసాధారణ, ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఆయన అధికారం చేపట్టారు. ఉపాధ్యక్షురాలిగా భారతీయ మూలాలున్న కమలాహారిస్ తోపాటు ఇతర మంత్రివర్గ సహచరులు కొలువుదీరారు. ప్రస్తుతం అమెరికాలో నెలకొన్న పరిస్థితుల్లో బైడెన్‌కు అధ్యక్షపీఠం ముళ్లకిరీటం లాంటిదే. ట్రంప్ ఎట్టకేలకు దిగిపోక తప్పని పరిస్థితి ఏర్పడినా ఆయనకు దన్నుగా నిలిచిన శక్తు లు వివిధ రూపాల్లో సజీవంగా, సంఘటితంగానే ఉంటాయి. ఆటంకాలు సృష్టిస్తూ పాలనా విధానాలకు అవరోధాలు కలిగించటానికి ప్రయత్నిస్తాయి. ట్రంప్ పోయినా ట్రంపిజం ఉంటుంది.

1971లో పిన్న వయసులోనే రాజకీయ ప్రవేశం చేసిన బైడెన్‌కు దశాబ్దాల పాలనానుభవం ఉంది. ఇప్పుడు అంతర్గతంగా అనేక సమస్యలను, అంతర్జాతీయంగా ఆర్థిక, ఆధిపత్య సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉన్నది. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటమన్నది తలకు మించిన భారమే. కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరికీ 1,400 డాలర్లు (రూ.1.02 లక్షలు) చెల్లించటం కోసం 1.9 ట్రిలియన్ డాలర్ల ఉద్దీపన ప్యాకేజీకి చట్టసభల ఆమోదముద్ర వేయించుకోవడం అంత సులభం కాదు. ముస్లిం దేశాల పౌరులకు వీసా నిబంధనల సడలింపు కూడా కష్టతరమే. ఎన్నడూ లేని రీతిలో అమెరికా సమాజం జాతి, వర్ణ, స్థానికేతర అంతరాలతో విభజితమైంది. మితవాద జాత్యహంకార శక్తులు చెలరేగిపోతున్నాయి. జనవరి 6న క్యాపిటల్ భవనంపై జరిగిన దాడిలో ట్రంప్ మద్దతుదారులతోపాటు కొందరు పోలీస్ అధికారులు కూడా ఉన్నట్లు తేలటం అమెరికా సమాజాన్ని కుదిపేస్తున్నది. ఈ నేపథ్యంలోనే బైడెన్ ప్రమాణ స్వీకార సమయంలో భద్రతా బలగాల నుంచి కూడా ప్రమాదం ఉండొచ్చనే నిఘావర్గాల హెచ్చరికలు కలవరం కలిగించాయి. వాషింగ్టన్ డీసీ పోలీస్ మయమైంది. ప్రమాణ స్వీకారానికి వేయి మంది హాజరైతే, 25వేల మంది రక్షణబలగాల కాపలా అవసరమైంది. ఇవన్నీ అమెరికాలోని అనిశ్చితికి, సంక్షోభానికి తార్కాణాలే.

ప్రపంచంలోనే సుదీర్ఘ చరిత్ర కలిగిన అమెరికా ప్రజాస్వామ్యం అనేక సత్సంప్రదాయాలకు ప్రతీక. ప్రజాతీర్పును గౌరవించటం, అధికార బదలాయింపు సగౌరవ సంప్రదాయ పద్ధతిలో జరుగటం ఆనవాయితీ. కానీ ట్రంప్ తీరు ఆ సంప్రదాయానికి గండి కొట్టింది. మరోవైపు అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఇంతకాలం కొనసాగిన అమెరికాకు అధిక జనాభా దేశాల నుంచి సవాలు ఎదురవుతున్నది. సోవియట్ రష్యా పతనం తర్వాత కాలంలో ఎదురులేని శక్తిగా నిలిచిన అమెరికా కీర్తిపతాక రెపరెపలాడాలంటే.. ప్రపంచానికి ఆదర్శంగా నిలువాలి. జాతి, వర్ణ అంతరాలు అంతంకావాలి. దానికి మొదటి

మెట్టుగా 'అమెరికన్లు' అందరికీ తాను అధ్యక్షుడినని బైడెన్ ప్రకటించడం ముదావహం. అమెరికా ఒక జాతిగా ఉంటుందని ఆయన ఉద్ఘాటించడం శుభసూచిక.

## వ్యవసాయ చట్టాల రద్దుకై 24 న రౌండ్ టేబుల్ సమావేశం

విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీ కేంద్రంగా రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ నెల 24 వ తేదీ ఆదివారం ఉదయం 10.00 గంటలకు లిహొటల్ చంద్రాస్‌లి (వి.జె.ఎఫ్.పక్కన, డాబాగార్డెన్స్) నందు లిరౌండ్ టేబుల్‌లి సమావేశం జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సీపీఐ,సీపీఎం,టీడీపి, కాంగ్రెస్,సిపీఐ ఎం.ఎల్(ఎన్.డి), సీపీఐ ఎం.ఎల్, ఎస్ యు సి ఐ (సి), ఎం సీపీఐ (యు),ఆప్ పార్టీల నేతలతో పాటు, రైతు సంఘాల నాయకులు, న్యాయవాదులు, కార్మిక సంఘాల, జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు, మహిళా, విద్యార్థి, యువజన, దళిత ఇతర ప్రజా సంఘాల నేతలు హాజరుకానున్నారు. సమావేశానికి లిసీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణలి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పైడిరాజు తెలిపారు.

## తెలుగు వారి సంస్కృతి సంప్రాదాయాలు కాపాడుతాం



మధురవాడ : సంస్కృతంలోని తియ్యదనమూ, తమిళంలోని అమృతత్వమూ, కన్నడంలోని సుమధుర పరిమళమూ కలగలిసిన కమ్మనైన భాష తెలుగు. భారతదేశంలోని అతిప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటని మండలి చైర్మన్, తెలుగు బాషా మరియు సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు షరీఫ్ మహమ్మద్ అభిప్రాయపడ్డారు. గురువారం రుషికొండ హరిత రిసార్ట్లో తెలుగు బాషా ప్రావిన్యంపై జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ 3000 సంవత్సరాల చరిత్ర గల తెలుగు భాష మనదని అప్పట్లో తాళపత్ర గ్రంథాల పై లికించేవారని. ఇప్పుడు దానిని ఆధునిక తెలుగు భాషలో మార్పులు చేసి డిజిటిలిజషన్ చేయనున్నామని అన్నారు. తెలుగు మాతృభాషగా కలిగున్నవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. తెలుగువాళ్లు ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కనిపిస్తారని అలాగే పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు తెలుగు భాష నేర్చుకోడానికి ఉత్సాహంగా ఉన్నారని వారికి భాష నేర్పించే విధంగా కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే తెలుగు భాషకు ప్రాధాన్యం కల్పించడం కోసం పొరుగు రాష్ట్రలలో సమావేశాలు నిర్వహించామని రానున్న రోజుల్లో అండమాన్ కూడా పర్యటించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో పాఠశాల స్థాయినుంచి డిగ్రీ వరకు తెలుగును తప్పనిసరి చేశామని అలాగే కార్పొరేట్ కళాశాలలో తెలుగులో చదవాలి అన్నది కమిటీ ముఖ్య ఉద్దేశమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం ఎల్ సి లు బాలసుబ్రమణ్యం, కత్తి నరసింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రామలింగేశ్వర రెడ్డి, రురల్ తసీల్దార్ ఆర్.నరసింహమూర్తి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ కు 20 బృందాలు

భీమునిపట్నం : భీమిలి మండలం లో ఉన్న 193 దేవాలయముల భద్రత కు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు సిఐ. జి. శ్రీనివాస్ చెప్పారు. దీనికి సంబంధించి గురువారం స్థానిక సచివాలయ పోలీస్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. పర్యవేక్షణ కు 20 బృందాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎస్ఐలు ఎస్ .సంతోష్ కుమార్, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## గుండాలమ్మతల్లిని దర్శించుకున్న మాజీమంత్రి బండారు



పరవాడ : మాజీ మంత్రివర్యులు బండారు సత్య నారాయణమూర్తి గురువారము మండలకేంద్రమైన పరవాడలో గల రెడ్డివారి ఇలవేల్పు గుండాలమ్మతల్లిని దర్శించుకున్నారు. అనంతరము ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు.

అనంతరము కమిటిసభ్యులు నిర్వ హించిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో

స్థానిక నాయకులు రెడ్డిశ్రీనువాసురావు, పైల రామచంద్రరావు, బండారు సత్యనారాయణ మూర్తి, రాజానసత్యం, పైలబుజ్జి, రెడ్డి చిన్నా తథితర్లు పాల్గొన్నారు.

## 59 వార్డులో రేషన్ డోర్ డెలివరీ వాహనాల అందజేత



ములగాడ : 59 వార్డ్ లో రేషన్ డోర్ డెలివరీ వాహనాలను లబ్ధిదారులు వైస్సార్సీపీ 59 వార్డ్ అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా పాదయాత్ర హామీలన్నీ నెరవేరుస్తూ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తూ నూతన ఒరవడికి నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం రంగు మారి ఉండటం, నూకల శాతం ఎక్కువగా ఉండటంతో ఎక్కువ మంది వినియోగించడం లేదని, ఈ నేపథ్యంలో లబ్ధిదారులు తినేందుకు వీలుగా నాణ్యమైన బియ్యాన్ని ఇంటివద్దే అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

మిల్లింగ్ సమయంలోనే నూకలు శాతాన్ని బాగా తగ్గించి కార్డుదారులకు నాణ్యతతో కూడినవి అందించేలా చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రేషన్ సరుకుల పంపిణీలో కొత్త విధానం ముఖ్యమంత్రి జగన్ ఇలా ప్రవేశ పెట్టారని తెలిపారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దే కార్డుదారుల వేలిముద్ర తీసుకుని నాణ్యమైన, ఖచ్చితమైన తూకం కలిగిన బియ్యాన్ని తిరిగి వినియోగించే సంచుల ద్వారా పంపిణీ చేయనున్నారని తెలిపారు. మొదటిసారి ఈ సంచులను ఉచితంగా ఇవ్వనున్నారు.అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పుర్రె అప్పారావు, పాలిమేర రమణ, లోపింటి రమణ, దేవర రమేష్, వాలెంటీర్స్ శ్రీను, శ్రీకాంత్, ట్రక్ లబ్ధిదారులు ప్రసాద్, శ్రీను, శివ,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### కఠోర వచనములు

సర్వం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్,
న బ్రూయాత్ సత్య మ ప్రియం
ఎల్లప్పుడు సత్యమును, మధురమైన
మాటలను పలుకవలెనన్నది ఆరూక్తి
ఆ ప్రియ భాషణం అన్ని పాపాలలో కెల్లా నిష్కృతిలేనిది
పరుల నింద, కఠోర భాషణం,
మనసును గాయపరుచు విధంగా
ఆరోపణలు చేయడం నిషిద్ధం
పరిహాసమునకైన కఠోర భాషణం
గావించడం అత్యంత పాపం
తూటాల వంటి వాగ్బాణాలు
హృదయాన్ని ఛిద్రం చేయును
మానవులలో సత్సంబంధాలను చిన్నాభిన్నం చేయును
ప్రియ భాషణం తేనె వలే మధురమైనది
శత్రువులను సైతం దరికి చేర్చి
సంబంధ బాంధవములను పటిష్టం చేయును
ఎల్లవేళలా ప్రియ భాషణ గావించడం వాచిక తపస్సు

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : పుష్య; తిథి: నవమి సా.5.39; భరణి రా.6.16; వర్జ్యము లేదు.

శుక్రవారం 22-01-2021

a **మేషం** : ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

b **వృషభం** : బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభాసమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

c **మిథునం** :మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

d **కర్కాటకం** : కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

e **సింహం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

f **కన్య** : నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

h **వృశ్చికం** : స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.


i **ధనుస్సు** : చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

j **మకరం** :పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

k **కుంభం** : ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.


L **మీనం** : మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

## కష్టాలను తీర్చే శ్రీ జగదాంబ మాత



### సంకీర్తన

మహారాష్ట్రలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన ఒక పుణ్యస్థలాన్ని మీకు పరిచయం చేస్తున్నాం. మహా రాష్ట్రలో ఉన్న ముఖ్యమైన పట్టణాల్లో ఒకటైన అహ్మద్‌నగర్‌కు సమీపంలోని మొహాదే అనే ప్రాంతం ఉంది. ఇక్కడ శ్రీ జగదాంబ మాతా ఆలయం ఉంది. ఈమాతను దర్శించు కునే భక్తులకు కోరిన కోర్కెలు, కష్టాలు తీరుతాయని బలమైన విశ్వాసం. ఈ ఆలయం ఇక్కడ వెలిసేందుకు ఒక భక్తుడే ప్రధాన కారణం. అతని పేరే.. బన్సీ దహిఫలే. శక్తిపీఠాల్లో ఒకటైన మాహుర్ఘర్ అనే ప్రాంతంలో వెలసిన రేణుకా మాతకు తీవ్ర భక్తుడు. ప్రతిసారి అక్కడకు వెళ్లే భక్తుడు తమ గ్రామానికి వచ్చి వెలియాల్సిందిగా ప్రార్థించేవాడు. ఆయన కోర్కె ప్రకారం ఒక రోజు దహిఫలే కలలోకి వచ్చిన రేణుకా మాత.. ఆ గ్రామంలోని కొండ శిఖరంపై వెలసివున్నట్టు చెప్పింది. అప్పటి నుంచి భక్తుడు అక్కడకు వెళ్లి పూజలు చేసి, ప్రార్థినలు చేయసాగాడు. రేణుక మాత మరో రూపమే శ్రీ జగదాంబ మాత పేరుగాంచింది. గురు రిషేదర్, గురు మచేంద్ర నాథ్, కానిఫ్ నాథ్, కాహినాథ్, జాలింగర్ నాథ్ నాగనాథ్ అనే ప్రముఖులు ఈ ఆలయానికి వచ్చి మాతను దర్శించుకున్నారు. ఆశ్వని నక్షత్రం, ఏకాదశి రోజున శ్రీ జగదాంబ మాతకు ఉత్సవాలను నిర్వహిస్తారు. ఆలయంలో లిఖించిన శిలాఫలకాలపై శ్రీజగదాంబ మాత తన శక్తిపీఠం వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఆలయానికి సమీపంలో శివాలయం ఉంది. దీనికి ఆనుకుని ఉన్న కోనేరులో పుణ్యస్నానం చేసిన తర్వాతే శ్రీ జగదాంబ మాతను దర్శనం చేసుకుమని భక్తులు చెపుతుంటారు.



## 23న బాదంగీర్ సాయికి శ్రీకృష్ణదేవరాయ కళాపురస్కారం



విశాఖపట్నం : విశాఖ నగరానికి చెందిన ప్రముఖ నాటక సంస్థ రంగ సాయి నాటక సంఘం, నాటక గ్రంథాలయం వ్యవస్థాపక అధ్యక్షులు బాదంగీర్ సాయి చేస్తున్న కళా సేవలను గుర్తిస్తూ నవ్యాంధ్ర కళాక్షేత్రం సాంస్కృతిక సంస్థ ఈనెల 23 న 'శ్రీకృష్ణదేవరాయ కళా పురస్కారం' బహుకరించనున్నది. నగరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వివిధ కళారంగాలలో విశేష సేవలందిస్తున్న ప్రముఖులకు నవ్యాంధ్ర కళాక్షేత్రం సాంస్కృతిక సంస్థ శ్రీకృష్ణదేవరాయలు 549 వ జయంతి సందర్భంగా కళా పురస్కారాలను 23 న శనివారం సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానం చేయనున్నది. ఇందులో భాగంగానే విశాఖ నగరంలో గత 34 సంవత్సరాల నుంచి కళారంగానికి ముఖ్యంగా తెలుగు నాటక రంగానికి అవిరళ కృషి చేస్తున్న బాదంగీర్ సాయి కి ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు. ఇంతే కాకుండా ఆయన రంగస్థల నాటక సంఘం ప్రారంభించి సురభి నాటక సంస్థచే భారీ సెట్టింగ్స్ నాటకాలను, మరెన్నో ప్రయోగాత్మక సాంఘిక, చారిత్రాత్మక, పౌరాణిక, జానపద నాటకాలను విశాఖ వాసులు చూసే విధంగా అవకాశం కల్పించారు.2012లో దేశంలోనే మొదటిసారిగా నాటక గ్రంథాలయాన్ని ప్రారంభించి, ఎంతో మంది ఔత్సాహిక నాటక కళాకారులకు, నాటక రంగంపై పరిశోధనలు చేస్తున్న విద్యావంతులకు మార్గదర్శకుడిగా నిలవడమే కాకుండా డాక్టరేట్లు పొందడానికి తనవంతు కృషిని అందించారు. ఇప్పటికీ ఈ నాటక గ్రంథాలయం మూలంగా ముగ్గురు విద్యావంతులు నాటక రంగంపై పరిశోధన చేసి డాక్టరేట్లు పొందారు. ఈ నాటక గ్రంథాలయంలో పాఠకులకోసం 9000 నాటక పుస్తకాలు పొందుపరిచారు.

## కేంద్రప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు

పెద్దాపురం : కేంద్రప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఎ.పి.రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు అన్నారు. రైతు సంఘం పెద్దాపురం మండల సమావేశం జి.సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా నాగేశ్వరరావు హాజరై ప్రసంగించారు. నూతన వ్యవసాయ చట్టాలు రైతులకు మేలంటూ డబ్బాలు కొడుతున్నారని అయితే ఆందోళన చేస్తున్న రైతుల్ని మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. గడ్డకట్టే చలిలో రైతులు పోరాడుతుంటే వారిని ప్రభుత్వం ఉగ్రవాదులు అనడం చాలా ఆస్యాస్పదంగా ఉందని అన్నారు. గిట్టుబాటుధర కోసం కనీసం ఎక్కడా చట్టంలో లేదని అన్నారు. రైతులు కోర్టుకు వెళ్ళకూడదంటూ చట్టంలో ఉందని ఇది రాజ్యాంగం విరుద్ధమని తెలిపారు. రాష్టాల హక్కులను ఇది హరించడమే అన్నారు. పెద్దాపురం మండలంలో పందుల బెడద చాలా తీవ్రంగా ఉందని అన్నారు. పంటలను నాశనం చేస్తుందని అన్నారు. పంటకొనుగోలు చేసిన డబ్బులు వెంటనే రైతుల అకౌంట్ లో వేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సింహాచలం, గెడ్డం రాము, గొకేడ శ్రీనివాస్, సిహెచ్. సత్యనారాయణ, ఎల్.చంటి, ఎన్.సూరిబాబు తదితరులు పాల్గోన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT AT VISAKHAPATNAM**
**O.S.1227/2018**

**Between**
**Sri Satti Ramana Reddy** ...**Plaintiff**
**And**
**1.Sri P.Srinivasa Rao**
**2. Smt P(G) Prafulla devi** ...**Defendants**

**NOTICE**

**To,**
**1.Sri P.Srinivasa Rao S/o Venkatrao, employee in Visakhapatnam Port Trust, Hindu, aged 40 years, residing at Flat no 102, Ground floor, Kartikeya Residency, D.no. 50-118-1/8-2, Seethhammadhara, N.E.. Visakhapatnam.**
**2.Sri P.(G). Prafulla Devi W/o P.Srinivasa Rao, Hindu, aged 40 years, residing at flat no 102, Ground floor, Kartikeya Residency, D.no.50-118-1/8-2, Seethhammadhara,N.E., Visakhapatnam.**

Please take notice that the above named petitioner/plaintiff filed by the above suit O.S.1227/2018 for recovery of amount based on the promissory note and same is posted to **15-02-2021** for your appearance. You are hereby required to appear before the hon'ble court either In person or through duly instructed Advocate on **15-02-2021 at 10:30A.M.** In the above court to answer all material questions, falling which the petition will be heard and determined in your absence, exparte as per law.

**(By order of the Hon'ble court)**

**S.S.Chalam,**
Advocate,
D.No. 38-19-115/6, 104 Area,
Marripalem, Visakhapatnam,
**Cell No: 9440615945**


## మారుమూల ప్రాంతాలకు రహదారుల నిర్మాణాలే లక్ష్యం

### ఐటీడీఏ పిఓ డాక్టర్ వెంకటేశ్వర్ సలీజమాల



పాడేరు : మన్యంలో మారుమూల గిరిజన పల్లెలకు రోడ్లు నిర్మించి రవాణా సదుపాయాలు కల్పించడమే అధికారులకు లక్ష్యమని ఐటీడీఏ పీవో అధికారులను ఆదేశించారు. పి ఎం జి ఎస్ వై, ఆర్ సి పి ఎల్ డబ్ల్యు పథకాలలో మంజూరైన రోడ్ల నిర్మాణాలపై పంచాయతీ రాజ్, అటవీశాఖ ,పోలీసు అధికారులతో గురువారం ఐటీ డీఏ కార్యాలయం సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతగిరి మండలానికి మూడు రోడ్లు, పెద బయలు మండలం రెండు రోడ్లు, పాడేరు మండలానికి 1, చింతపల్లి మండలం 1, జీకేవీధి మండలానికి 15 రోడ్లు మంజూరు అయ్యాయని స్పష్టం చేశారుఅటవీశాఖ ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అటవీ అనుమతులు పొందాలన్నారు. వచ్చే నెలాఖరు నాటికి అటవీశాఖ నుంచి పూర్తి స్థాయిలో అనుమతులు పొంది పనులు ప్రారంభించాలని అన్నారు.అటవీ ప్రాంతంలో రోడ్ల సర్వే అనంతరం ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత మ్యాప్ లను అటవీ శాఖ అధికారులకు అందజేయాలన్నారు తాసిల్దార్లు ఫారం 1 సర్టిఫికెట్లను సమర్పించాలని సూచించారు. అటవీ ప్రాంతంలో రోడ్లు నిర్మించిన భూములకు ప్రత్యామ్నాయంగా భూమిని సేకరించి అటవీశాఖకు ఇస్తామని చెప్పారు. నర్సీపట్నం ఓ ఎస్ డి సతీష్ కుమార్ చింతపల్లి ఏఎస్పీ విద్యాసాగర్ నాయుడు, రోడ్లు సర్వే, నిర్మాణాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాడేరు డి ఎఫ్ ఓ వినోద్ కుమార్ పంచాయతీ రాజ్ ఎస్ఇ సుధాకర్ రెడ్డి మరియు పదకొండు మండలాల ఫారెస్ట్ రేంజ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పంచాయితీ రాజ్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ లో పర్యటిస్తున్న శాసనమండలి బృందానికి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలి

### వినతిపత్రం అందజేసిన గిరిజన సంఘం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు



అనంతగిరి : మండల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అరకులోయలో, పర్యటించిన శాసన మండలి ఎమ్మెల్సీ బృందానికి, గిరిజన సంఘం, ఉపాధ్యాయ సంఘాలు, ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా దీసరి గంగరాజు మాట్లాడుతూ...

అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నే పరిక్ష కేంద్రం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్మించిన ప్రహరీ గోడలకు నిధులు మంజూరు చేయాలని ఆశ్రమ పాఠశాలలో స్కిల్ డెవలప్మెంట్ పోస్టులు గిరిజన అభ్యర్థులకు ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ బృందం చైర్మన్, బాబు రాజేంద్ర ప్రసాద్, పీడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు రామచంద్రరావు మాట్లాడుతూ మీరు ఇచ్చిన ఫిర్యాదుల పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కె మొసియ నాగులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాంబాబు, భాస్కరావు, మల్లేశ్వరావు, నాగేశ్వరవు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం నూతన ఈఓ గా వెంకటేశ్వరరావు నియామకం



సింహాచలం : సింహాచలం దేవస్థానం నూతన ఈఓ గా డి.వెంకటేశ్వరరావును నియమిస్తున్న తున్నట్లు దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మాన్సాస్ ట్రస్ట్ ఈవో గా ఉన్న ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు కేటాయిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న సినీ ప్రముఖులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని 'ఆర్ఎక్స్ 100' సినిమా ఫేం లక్ష్మణ్ మరియు కనకం సినిమా డైరెక్టర్ పోతా ప్రగడ.రాకేష్ శ్రీ స్వామివార్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా 'ఆర్ఎక్స్ 100' సినిమా ఫేం లక్ష్మణ్ మ్లాట్లాడుతూ తన తల్లి తో వచ్చి శ్రీ స్వామి వార్ని దర్శించుకున్నందుకు చాలా ఆనందముగా ఉందని తెలిపారు.

## నకిలీ పోలీసుల వలలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి

గాజువాక: ఆన్ లైన్ మోసాలతో పాటుగా కొత్త తరహా మోసాలకు దొంగలు రెచ్చి పోతున్నారు. గుర్తించలేని అమాయకులు దోపిడీకి గురవుతున్నారు. ఇదే తరహాలో దువ్వాడ పోలీస్టేషన్ పరిధి లో దువ్వాడ వద్ద నకిలీ పోలీసులు మోసానికి పాల్పడ్డారు. శుక్రవారం స్టీల్ప్లాంట్ ఉద్యోగికి టోకరా వేసి బంగారం దోచుకున్నారు. వివరాల్లోకి వెళితే.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కృష్ణారావు విధులకు వెళ్తున్న సమయంలో పోలీసులమంటూ నకిలీ పోలీసులు ఆపి దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని మాయమాటలు చెప్పారు. అనంతరం తన వద్ద నున్న బంగారంను ఒక చేతి రుమాలులో కట్టుకోవాలని చెప్పి 4 తులాల బంగారంతో నకిలీ పోలీసులు పరారయ్యారు. దీంతో బాధితుడు దువ్వాడ పోలీస్ స్టేషన్ లో లబోదిబోమంటు ఫిర్యాదు చేశాడు. దువ్వాడ పోలీసులు పరారైన పోలీసులు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దువ్వాడ పోలీసులు తెలియజేశారు.

## నరసాపురంలో ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిన మేఘాలయ రాష్ట్ర బృందం



వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న మేఘాలయ రాష్ట్ర బృందం



స్వయం సహాయక సంఘాల మహిళలతో ప్రకృతి వ్యవసాయం పై చర్చిస్తున్న మేఘాలయ రాష్ట్ర బృందం సభ్యులు

చోడవరం : మండలంలోని నర్సాపురం గ్రామంలోని రైతులు పండించే ప్రకృతి వ్యవసాయ పంటలను మేఘాలయ రాష్ట్ర బృందం సభ్యులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రకృతివ్యవసాయం సంబంధించి అవలంభిస్తున్న పద్ధతులు, పలు మిశ్రమ పంటలు వివరాలను అడిగి తెలుసు కున్నారు. అంతకు ముందు గ్రామంలో సాగుచేస్తున్న వివిధ పంట లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోజిల్లా మేనేజర్ మోహన్ రావు, కోవిల పౌండేషన్ సభ్యులు కృష్ణారావు, రాజేష్, స్వయం సహా యక సంఘాల లీడర్లు, స్థానిక మహిళలు ప్రకృతి వ్యవసాయ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తులసి నగర్, భేతని చర్చి, గాయత్రి నగర్, ఎస్సీ కాలనీ, లక్ష్మీవానిపాలెం, ఎఫ్సిఐ లే అవుట్ మరియు ఎపిహెచ్బి కాలనీ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 22న అవంతి కళాశాలలో జాబ్మేళా

మాకవరపాలెం : అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 22న జాబ్మేళా జరుగుతుందని ప్రిన్సిపాల్ సి.మోహన్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. డెక్కన్ పైన్ కెమికల్స్ సంస్థలో ఉద్యోగాల భర్తీకి ఈ మేళ నిర్వహిస్తున్నారని, దీనికి 2016 నుంచి ఇప్పటి వరకు ఉత్తీర్ణులైన వారికి అర్హత ఉందన్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందన్నారు. దీనికి డిప్లొమో, బిటెక్ మెకానిక్, ఎలక్ట్రికల్లో పాసైన వారు హాజరు కావచ్చునన్నారు.


**BEFORE THE HON'BLE JUDGE: ADDL. FAMILY COURT AT : VISAKHAPATNAM**
**F.C.O.P.1165/2019**

Between :
1. Smt. Godavari Venkata Pushpalata
2. Master Godavari Jai Trinadhulu
(Second petitioner being minor,
rep. by Mother and Guardian the first petitioner) …Petitioners
And
Sri Godavari Venkata Durga Prasad …Respondent

**NOTICE**

**To, The Respondent :**
**Sri Godavari Venkata Durga Prasad,** S/o.G. Narasinga Rao, Hindu, aged about 35 years, Assistant Software Engineering Manager, OGS Technology Services, Ground Floor (Part) and 10th Floor Campus 5B, Adarsh Palm Retreat, Bellandur, Bengaluru, Karnataka State-560103 and
Presently Residing at : D.No.1-2-47, Marwadi Street, Near Balaji Market, Cantonment, Vizianagaram.

Please take notice that the above F.C.O.P.1165/2019 filed by the petitioners against the respondent for maintenance under Section 18 and 20 of Hindu Maintenance and Adoption Act and the matter stands posted to **11-02-2021** for your appearance (i.e. Respondent). You are hereby ordered to appear before the Hon'ble Court either inperson or through duly instructed Advocate on **11-02 2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

**J. PRITHVI RAJ,**
Advocate
Visakhapatnam
Cell: 9848186150

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**M.O.P.32/2019**

Between :
Md.Ameed ...Petitioner
And
P. Arjarao and others …Respondents

**M.O.P. NOTICE**
**Form of summons Order V Rules 1 & 5 of the Code of Civil Procedure**

**To,**
**Respondent No.1 :**
**Sri Pardani Arjarao,** S/o. P.Venkateswaralu, Driver of APSRTC Bus bearing No. AP 11Z 3596, Residing at. D.No. 32-32-107/1, Priyadarshini Colony, Pedagantyada, Visakhapatnam District.

Petition presented Notice issued on whereas on this the day of the above named petitioner filed a petition under sec.166 of The Motor Vehicles Act Road with Rule 455 of the Andhra Pradesh Motor Vehicles Rules against the Respondent for compensation inline of the Accident that accrued. You are hereby summoned to appear in this court in person of by a Pleader duly instructed and able to answer all material questions relating to the said claim, on **dt.10-02-2021** day of at **10:30 A.M.** on the Fore-Noon also take notice that in default of your filing an address for service before the day aforementioned . You are liable to have your defense struck out take notice that in default of your appearance on the day before mentioned; the petition will be heard and determined in your absence.

**CH.GURUVU SHETTY,** Advocate
#50-87-12/A, Madhuranagar, Visakhapatnam-16
Cell: 9440387524, 8247570608.

**IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S. 1672/2019**

Between :
**Canara Bank,** Dwaraka Nagar Branch,
Visakhapatnam, Rep. by its Authorized Signatory Nandi Jyothi Swaroop ...Plaintiff-Bank
And
M. Kameswara Rao & another …Defendants

**SUMMONS**

**To, Defendants :**
**D-1 : M.Kameswara Rao,** S/o.M.Venkata Raju, R/at D.No.10-36-7, Flat No.304, RRG Apartment, Ram Nagar, Visakhapatnam-530002.
**D-2 : M. Rajeswari,** W/o. M. Kameswara Rao, Rest -do-

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **02-02-2021** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **02-02-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**P. NAGINI,** Advocate
Visakhapatnam.
Cell :9848521975

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT : BHEEMUNIPATNAM**
**O.S.431/2019**

Between :
Smt. Davala Christi Rajyam ...Plaintiff
And
M/s. M.M. Foundations & Constructions Pvt., Ltd., Rep. by its Managing Director Sri Mallakanti Malyadri & Another ...Defendants

**SUMMONS**

**To,**
**Defendant No.1:**
**M/s. M.M. Foundations & Constructions Pvt., Ltd.,** Rep. by its Managing Director Sri Mallakanti Malyadri S/o. Ramaiah, D.No.1-89-3, MM Building, Plot No. 139/4, MVP Colony, Visakhapatnam-530017.
**Defendant No.2:**
**Sri Mallakanti Malyadri,** S/o. Ramaiah, Hindu, aged 45 years, R/at. Flat No.403, Uma Residency, Kirlampudi lay out, Visakhapatnam-530003.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **04-02-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-02-2021 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**J.V.PREMA SAI & G.Rama Rao**
Advocates
# 29-44-8, S.B.I Colony, Prakasaraopeta,
Visakhapatnam.

# సిమెంట్ కంపెనీలు సిండికేట్ అవతరించి నిర్మాణ రంగాన్ని అస్థిరపరుస్తున్నాయి

## క్రెడాయ్ విశాఖ ఛాప్టర్ చైర్మన్ పీలా కోటేశ్వరరావు




విశాఖపట్నం : సిమెంట్ కంపెనీలు సిండికేట్ అవతరించి నిర్మాణ రంగాన్ని అస్థిరపరుస్తున్నాయని క్రెడాయ్ విశాఖ చాప్టర్ చైర్మన్ పీలా కోటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్తానిక హెటల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణరంగానికి అవసరమైన 58రకాల సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోవటంతో నిర్మాణ రంగం కుదేలైపోతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని నిర్మాణ రంగం పై ఆధారపడి బతుకుతున్న వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్టీలు టన్ను ధర ముప్పై వేలనుంచి అరవైఐదువేలవరకు పెరిగిపోయిందని,సిమెంటు కంపెనీలు దేశవ్యాప్తంగా సిండికేట్ గా మారి ధరలు విపరీతంగా పెంచుకుంటూ పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బిల్డర్లపై ధరలను పెంచుతున్నారంటూ నిరాధారమైన ఆరోపణలు చెయ్యటం సరికాదన్నారు.ప్రభుత్వం ఇసుక మీద నిర్దుష్టమైన విధానం తీసుకోకపోవడంవల్ల ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే ఇసుకను టన్ను ఇరవైవేలవరకు వెచ్చించి కొనవలసివస్తోందని వాపోయారు.కొవిడ్-19 మూలంగా అపార్ట్మెంట్, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలతో సహా అన్ని రంగాలకు ప్రతికూలంగా మారిందన్నారు. నిర్మాణ పనులపై ఆధారపడే లక్షలాది మంది రోజువారీ శ్రమను, ఉపాధిని కూడా ప్రభావితం చేసిందన్నారు. దీనికితోడు నిర్మాణ రంగానికి అవసరమైన ఐరన్, సిమెంటు, ఇసుక, నిర్మాణ రంగానికి పనికొచ్చే ముడిసరుకులు ధరలు విపరీతంగా పెరగడంతో నిర్మాణ వ్యయం పెరిగి బిల్డర్లు నష్టపోయారని, అపార్ట్మెంట్ ప్లాట్లు కొనుగోలు చేసే వినియోగదారులు అదనంగా ఆరు లక్షల రూపాయలు చెల్లించవలసి వచ్చిందన్నారు.క్రెడాయ్ విశాఖ అధ్యక్షుడు బీ.శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ పరిసర ప్రాంతాలలో 400 మంది సభ్యులు గల బిల్డర్ల సంఘం నగరం, చుట్టుపక్కల నివాస, వాణిజ్య స్థలాన్ని అభివృద్ధి చేయడంలో నిమగ్నమై ఉన్నారని నిర్మాణ రంగ ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలతో సహా అన్ని రంగాలలో జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేసిందన్నారు. క్రెడాయ్ విశాఖపట్నం అధ్యక్షుడు బి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిమెంట్ ధరలు 230 నుంచి 400 రూపాయలకు పెరిగాయని,దీనివల్ల నిర్మాణ వ్యయం అనూహ్యంగా పెరిగిపోయిందన్నారు.విశాఖలో అపార్ట్ మెంట్ కొనుగోలు చేసే గృహ కొనుగోలుదారులు అదనంగా ఆరు లక్షల రూపాయలు భరించాల్సి వస్తోందన్నారు. సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు సిండికేట్ గ ఏర్పడి ఇష్టమొచ్చిన రీతిలో ధరలను పెంచడం వల్ల ఇప్పటికే అమ్ముడైన ఫ్లాట్లపై బిల్డర్లు నష్టాన్ని చవిచూడాల్సివస్తోందన్నారు. సిమెంటు,స్టీల్ ధరల పెరుగుదల కారణంగా నిర్మాణ వ్యయం అడుగుకు రూ 100 నుండి 150 వరకు పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు,. స్టీల్ ఎన్నడూ లేని విధంగా రూ.35,000 నుండి రూ .65,000 రూపాయలకు పెరిగి ఆల్ టైమ్ రికార్డ్ సృష్టించిందన్నారు. ఇసుక కొరత,సమయానికి సరఫరా కాకపోవడం బిల్డర్లకు నిర్మాణ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఇసుక విధానం,సరఫరా లోపం ఇసుక మాఫియా వల్ల నిర్మాణ కార్యకలాపాలు నత్తనడక నడుస్తున్నాయన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఇసుక సరఫరా పథకం తీసుకు వచ్చినప్పటికీ అమలులో అనేక లోపాలు చోటుచేసుకున్నాయన్నారు.క్రెడాయ్ విశాఖపట్నం కార్యదర్శి వీ.ధర్మేందర్ మాట్లాడుతూ విశాఖకు సంబంధించి మొత్తం జిల్లాకు రెగ్యులర్గా ఇసుక సరఫరా జరగడం లేదన్నారు.బిల్డర్లు పొరుగు జిల్లాలు,ఒడిశా రాష్ట్రం నుండి ఇసుక తెచ్చుకుంటున్నారని,సంబంధిత అధికారులు బిల్డర్లకు నాణ్యమైన ఇసుక తగినంతగా, సమయానికి సరఫరా చేయడంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు .ప్రస్తుతం ఏ బిల్డర్కు వారి ప్రాజెక్టుల అవసరాన్ని తీర్చగల ఇసుక సరఫరా లభించడం లేదన్నారు.అవసరానికి 3 రెట్లు అధిక ధరకుఇసుక కొనుగోలు చేయాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మాణ రంగానికి ప్రోత్సాహం ఇచ్చే విధంగా ఇసుక సరఫరా ఉండాలన్నారు. ప్రభుత్వ రెవెన్యూ శాఖ

22 ఎ& 22 ఎ (1) (డి) కింద 22 ఎ, 22 ఎ 1 డి కింద కొన్ని ప్రాజెక్టులు నిషేధిత రిజిస్టర్లో ప్రకటించడంవల్ల ఎన్ఓసి పొందే వరకు, ఆస్తిని తిరిగి అమ్మలేని పరిస్థితులు ఉన్నాయన్నారు.ఎన్ఓసి పొందకపోతే, దశాబ్దాల క్రితం ఫ్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులకు విద్యా రుణాలు లభించవని,సదరు ఆస్తిని పునః విక్రయం,తనఖా చేయలేని పరిస్థితులు ఉంటాయన్నారు.త్వరితగతిన ఎన్ఓసీ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.బిల్డర్లసమస్యలను ప్రభుత్వం సాను భూతితో పరిశీలించి, సిమెంట్, స్టీల్ వంటి ముడి పదార్థాల ధరల పెరుగుదలను నియంత్రించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేడు పైపులైన్ పనులకు శంకుస్థాపన

భీమునిపట్నం : భీమిలి జోన్ 1,2,3 వార్డులలో మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని వై సి పీ నాయకులు తెలిపారు. స్థానిక మంత్రి కార్యాలయం లో మూడు వార్డులకు సంబంధించి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈరోజు అనగా శుక్రవారం చిట్టివలస లో రూ. 9.50 కోట్ల తో చేపట్టనున్న పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం భీమిలి గంట స్థంబం వద్ద నిర్వహించనున్న బహిరంగ సభలో మాట్లాడతారని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమం లో...

మైలపల్లి షణ్ముఖ రావు, సిల్ల కరుణాకర్ రెడ్డి,అలిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, కదిరి ఏళ్లాజీ, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కె.రామ సూరప్పడు, ప్రకాష్, గౌరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైభవంగా శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి 'సింహద్వారం' 'పాదపద్మములు' ప్రారంభోత్సవం



ములగాడ : మల్కాపురం గ్రామ ప్రజల ఆరాధ్యదేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంభ అమ్మ వారి 'సింహద్వారం', 'పాద పద్మములు' ప్రారం భోత్సవం శుక్రవారం ఉదయం జరగనున్నదని ప్రముఖ కాంట్రాక్టర్, 61వవార్డు టిడిపి సీనియర్ నేత, నిర్మాణ దాత ములంపాక అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ 22వ తేదీ శుక్రవారం విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు చేతులు మీదుగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కీ.శే.లు ములంపాక అప్పచ్చి పాత్రుడు, సతీమణి యల్లయ్యమ్మ జ్ఞాపకార్థం 'సింహద్వారం'ను, కీ.శే.లు సత్యాల మాకయ్య పాత్రుడు, సతీమణి గంగమ్మ, ఉషామ్మల జ్ఞాపకార్థం అమ్మవారి పాదపద్మములను ర్పాటు చేసినట్లు తెలిపారు.

దీనికి నిర్మాణదాతలు సత్యాల మాకయ్యపాత్రుడు కుటుంబసభ్యులని తెలిపారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అమ్మవారి భక్తులు, పరిసర ప్రాంత వాసులు తరలి రావాలని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని యం. అప్పారావు కోరారు.

# ఇంటింటికి కుళాయిల ఏర్పాటు

మాకవరపాలెం : రూ.10కోట్లతో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేస్తున్నట్టు మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె జల జీవన మిషన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో 25 పంచాయతీలోని ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ రాజేష్, సీతామాలక్ష్మి పాల్గొన్నారు.

# జివియంసి ఒకటి రెండవ వార్డుల్లో పట్టాలు పంపిణీ



భీమునిపట్నం : జీవిఎంసి రెండ వ వార్డు నమ్మి వాని పేట గ్రామం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల లో ఇచ్చిన మాట ప్రకారం గా ప్రతీ పేద వాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్ష 75 వేల ఇళ్లు పటాలను పంపిణీ కార్య క్రమాన్ని రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ ఆదేశాలు మేరకు పేద వారికి పట్టాల పంపిణీ కార్య క్రమాన్ని రెండ వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థిని చిల్ల సరళా రాణినిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జీ రు వెంకట్ రెడ్డి , యువజన అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, వార్డు అధ్యక్షుడు గడిదేసి సూరి బాబు, కొయ్యా రాంబాబు , సీనియర్ నాయకులు చిప్పాడ వెంకటేష్ , సచివా లయ సిబ్బంది , వార్డు వాలంటీర్స్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే భీమిలీ జోన్ జీవీఎంసీ 1వ కార్పొరేటర్ అభ్యర్థిని అక్కరమాని పద్మావతి రామునాయుడు నేతృత్వంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్ల. ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్ లో సుమారుగా "350" మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసారు అలాగే స్థానిక కొత్తపేట లో వార్డ్ అధ్యక్షుడు దుంప. సాయి రెడ్డి ఆధ్వర్యంలో 400మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది ... ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు,ఉప్పాడ.నాగేశ్వరరావు, జీ. వి రమణ,కొప్పల. రమేష్,పట్టణ యూత్ అధ్యక్షుడు బింగి. హరి కిరణ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి. విజయకుమార్, మహిళ అధ్యక్షురాలు జీరు. సుజాత, సచివాలయం అడ్మిన్ మరియు వార్డ్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# రజకుల సమస్య పరిష్కారానికి కృషి



గాజువాక : నియోజకవర్గంలో ఉన్న రజక సంఘాల దోబీ ఘాట్ లను గాజువాక నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, జివిఎంసి అధికారులు ఏఈ రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా రజక సంఘం అధ్యక్షులు తోకడ.రాము లు శుక్రవారం ప్రతి వార్డులో ఉన్న ధోబికాన పరిస్థితిని పరిశీలించారు. అక్కడ ఉన్న రజకులు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని వారి సమస్యలను అధికారులకు తెలియజేస్తూ త్వరలో సమస్య లను పరిష్కరిస్తానని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు తోకాడ రాము మాట్లాడుతూ జనవరి 10న ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలో మునుపెన్నడూ ఇలాంటి పర్యటన ఎక్కడ కూడా జరగలేదని, అధికాస్త గాజువాక నియోజకవర్గంకి దక్కడం అదృష్టమన్నారు. రజకుల సమస్యలు కూడా నెరవేరిస్తే ఈ క్రెడిట్ దేవన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.నర్సింగరావు, పి.ప్రసాదు, కె.అప్పారావు, వరలక్ష్మి, రాంబాబు, పి.రమణ, నాగేశ్వరరావు, తాతారావు, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 98వ వార్డులో అయోధ్య రామ మందిర నిర్మాణానికి నిధుల సమీకరణ కార్యక్రమం



సింహాచలం : అయోధ్య రామ మందిర నిర్మాణానికి జీవీఎంసీ స్థానిక 98 వ వార్డు సింహపురి కాలనీ రామాలయంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నిధి సేకరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామ పుర వీధుల్లో శ్రీరాముడు విగ్రహాన్ని ఊరేగించే నిధి సేకరణ చేశారు మేడపాటి రవీంద్ర మాట్లాడుతూ భారతదేశంలో హిందువు లందరూ ఏకతాటిపై తీసుకు వచ్చే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుం దన్నారు. ప్రతి హిందువు యొక్క పాత్ర రామ మందిరం పై ఉండాలని కోరారు, రామ భక్తులందరికీ దేశ ప్రధాని పిలుపు మేరకు ప్రతి ఒక్కరిని భాగ స్వాములు చేయాలని ఉద్దేశంతో ఈ కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు, శ్రీరాముడు దేవుడిగా కాకుండా ప్రజలకు ఆదర్శంగా పరిపాలన చక్రవర్తి గా,మంచి భర్తగా, మంచి అన్నగా, మంచి తనయుడుగా దేశానికి ఆదర్శప్రాయుడు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 98 వార్డు బిజెపి జనసేన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి పేరి శ్రావణ్ కుమార్, వార్డు అధ్యక్షులు సూర్యనారాయణ, చక్రవర్తి మరియు బిజెపి సీనియర్ నాయకులు రాం భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# మా సమస్య పరిష్కారం అయితేనే ఓట్లు వేసేది అంటూ మృతదేహంతో వినూత్న నిరసన



పెందుర్తి : చనిపోయిన వ్యక్తిని స్మశానానికి తీసుకు వెళ్లాలంటే 8 రైల్వే ట్రాక్ లు దాటి అతి కష్టం మీద స్మశాన వాటిక కు చేరాల్సి వస్తుందని చనిపోయిన తరువాత అంతిమ యాత్ర కూడా సవ్యంగా సాగించలేని దుస్థితిలో నామంటూ విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో దొగ్గవాణి పాలెం గ్రామస్తులు వినూత్న రీతిలో మృతదేహంతో ధర్నా చేస్తూ ఆందోళన చేపట్టారు మృతదేహాలను స్మశానానికి చేర్చడానికి సరైన రహదారి లేక ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ ధర్నాకు పెందుర్తి బిజెపి పార్టీ అధ్యక్షులు గొర్రె రామానాయుడు తన మద్దతును తెలియజేస్తూ గ్రామస్తులు తో పాటు ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా రామా నాయుడు మాట్లాడుతూ గంప వాని పాలెం గ్రామంలో ప్రజలు ఎన్నో ఏళ్లనుంచి స్మశాన వాటిక కు వెళ్లాలంటే 8 రైల్వే లైన్లను దాటి వెళ్లాల్సి వస్తుందని ఈ సమస్యతో ఈ ప్రాంత ప్రజలు సతమతమవుతుంటే పాలకులు పట్టించుకోక పోవడం బాధాకరం అన్నారు గ్రామస్తులు మాట్లాడుతూ మా కాలనీలో ఎదుర్కొంటున్న ఈ సమస్యను సత్వరమే పరిష్కరిస్తేనే ఏ పార్టీ నాయకులకు అయినా ఓటు వేస్తామని లేదంటే ఓట్లు వేయకుండా ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు

# 87వ వార్డులో టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ



గాజువాక : 87వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మి ఆధ్వర్యంలో టైడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గం వైకాపా ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపటా రని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు సీనియర్ వైస్సార్సీపీ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, గాలి ఆనంద్, ప్రగడ శ్రీనివాస్, ఆడారి శ్రీను, సబ్బవరపు ఈశ్వర్ రావు,వి. వేంకట రావు, కె. పరిపాలి, ఎస్. పాపారావు, వి.ఈశ్వర్ రావు, డి. అప్పా రావు, బోండా గోవింద్ రాజులు, ప్రగడ గోవింద్రజులు, ప్రగడ శంకర్ రావు, సి ఓ బాను, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# అపరాల లో యాజమాన్య చర్యలపై శిక్షణ




నర్సీపట్నం : కొద్దిపాటి యాజమాన్య చర్యల ద్వారా పెసర, మినుము వంటి అపరాల పంటలలో మేలైన దిగుబడులు సాధించవచ్చని...బి సి టి కృషి విజ్ఞాన కేంద్రం, సస్యరక్షణ శాస్త్రవేత్త, బండి నాగేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం వేములపూడి గ్రామంలో కృషి కళ్యాణ్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ సహకారంతో అపరాల లో యాజమాన్య చర్యలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రసం పీల్చు పురుగులైన తెల్లదోమ, పేనుబంక నియంత్రణకు పొడి మందు 1.5 గ్రాములు లేదా డైమిథోయేట్ మందు రెండు మిల్లీ లీటర్లు, లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు. తద్వారా వైరస్ తెగులుఅయిన పల్లాకు తెగులు ను కూడా నియంత్రిం చవచ్చు అన్నారు.బూడిద తెగులు నియంత్రణకు హెక్సాకొనజోల్ మందు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున వాడాలని సూచించారు. అనంతరం కలుపు మందు వాడే విధానాన్ని ప్రదర్శించి చూపించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మరియు రైతులతో పాటు.. గ్రామ వ్యవసాయ సహాయకులు త్రినాధ్ మరియు చంద్రిక పాల్గొన్నారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు జగనన్నకే సాధ్యం

## ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు జగనన్న పాలనలోనే సాధ్యపడనున్నదని ఉప ముఖ్యమంత్రి మరియు ,రాష్ట్ర రెవిన్యూ శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. గురువారం కోడి రామ్మూర్తి స్టేడియంలో నాణ్యమైన బియ్యం పంపిణీ రవాణా వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంకల్ప యాత్రలో సమస్యల పరిష్కార దిశగా ముఖ్యమంత్రి పాలనను అందించడం జరుగుతున్నదన్నారు. నిరుపేదలు, రైతులు, కూలీలు, మహిళల అవసరాలను, కష్టాలను తెలుకుని వారికి సంక్షేమ పథకాలను అందించడానకి ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయం, వైద్యం, విద్యలకు మొదటి ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుని వారికి సాయమందించే మంచి నాయకుడు మన ముఖ్యమంత్రి అని అన్నారు. నాణ్యమైన బియ్యం పంపిణీ రవాణా వాహనాల ద్వారా రేషన్ సరకులు ఇంటి ముంగిటకే అందించడం జరుగుతుందన్నారు. రేషన్ షాపుల వద్ద క్యూ లైన్లలో నించుని సమయాన్ని వృధా చేసుకునే పని లేదన్నారు. తూకంలో అక్రమాలకు అవకాశం లేదన్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి నాణ్యమైన బియ్యాన్ని ఇంటింటికి అందించడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా ప్రక్రియ జరుగుతుందన్నారు. డ్రైవర్లకు ఉపాధి అందించడం జరుగుతున్నదన్నారు. ప్రతీ నెల పదివేల రూపాయలను, ఆయిల్ కోసం మూడు వేల రూపాయలను, హమాలీ ఛార్జీల నిమిత్తం మరొక మూడు వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు విద్య, వైద్యం అందించడానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అమ్మఒడి ఫథకం నాడు-నేడు పథకాల ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలను మారుతున్నాయన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు మారుతున్నాయని, ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. కరోనా నేపథ్యంలో అత్యధికంగా పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాలలో ఆసుపత్రుల నిర్మాణం, చేపట్టనున్నారన్నారు. అభివృద్ధి అనేది వికేంద్రీకరణ ద్వారా సాధ్యమౌతుందన్నారు. రైతులకు సౌలభ్యం కలుగచేయు నిమిత్తం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, 5 గురు బి.సి.లను ఉపముఖ్యమంత్రులుగా నియమించడం జరిగిందని అన్నారు. జిల్లాలో కిడ్నీ వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. దశలవారీగా పింఛను పెంపుదల చేస్తున్నారని తెలిపారు. ఇళ్ళపట్టాల పంపిణీ, లాండ్ ప్యూరిఫికేషన్ కార్యక్రమాలతో సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. దిశ చట్టం, 75 శాతం స్థానికులకు పరిశ్రమలలో ఉద్యోగాల కల్పన వంటి చర్యలు దేశానికే గర్వకారణంగా నిలచాయన్నారు. జిల్లాలో పైలట్ ప్రైజెక్టుగా గతేడాది పలాసలో ప్రారంభించి విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రోజు 530 వాహనాలను ఎస్.సి, ఎస్టీ, బి.సి, మైనారిటీ వర్గాలకు 60 శాతం సబ్సిడీతో అందించడం జరుగుతున్నదన్నారు. 30 శాతం బ్యాంకు రుణం, 10 శాతం లబ్దిదారుని వాటా క్రింద మంజూరు చేసినట్లు తెలిపారు. బ్యాంకు రుణాన్ని చెల్లించి వాహనాలను స్వంతం చేసుకోవాలని కోరారు.

పశు సంవర్ధక, మత్స్యశాఖామాత్యులు సీదిరి అప్పల రాజు మాట్లాడుతూ, పలాసలో గతేడాది నాణ్యమైన బియ్యం ఇంటింటికి సరఫరా కార్యక్రమం ప్రారంభించడం తనకెంతో ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమం అధ్భుతమైన ఆవిష్కృతమన్నారు. గతంలో




రేషన్ బియ్యం అంటే నాసిరకంగా వుండేవన్నారు. ఈ రోజు ఆ పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. రాష్ట్రంలో 9,200 పైబడి రేషన్ సరకుల మొబైల్ వాహనాలు ప్రారంభించడం జరిగిందన్నారు. 2.50 లక్షల వాలంటీర్లు , 1.50 లక్షల సచివాలయ వుద్యోగులు సేవలందిస్తున్నారని తెలిపారు. దేశంలోనే సంక్షేమ కార్యక్రమాల అమలులో విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వచ్చి 3వ స్థానంలో ముఖ్యమంత్రి నిలచారని తెలిపారు.



శ్రీకాకుళం శాసన సభ్యులు, మాజీ మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. రేషన్ సరకులను తీసుకోవడానికి గంటల తరబడి లైన్లలో నుంచుని నిరీక్షించే పని లేదని ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఇంటింటికి నాణ్యమైన బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. గతేడాది మన జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం విజయవంతమైనదన్నారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జిల్లాలో ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కంబాల జోగులు విశ్వాసరాయి కళావతి, గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, డిసీసీబీ ఛైర్మన్ పాలవలస విక్రాంత్, జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డా.కె.శ్రీనివాసులు, ఎస్పీ అమిత్ బర్దార్, టెక్కలి సబ్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, సహాయ కలెక్టర్ ఎం.నవీన్, ఆర్డీవోలు ఐ. కిషోర్, టివిఎస్జి కుమార్, నగర పాలక సంస్థ కమీషనర్ పి.నల్లనయ్య, పౌర సరఫరాల సంస్థ డిఎం ఏ.కృష్ణారావు, డిఎస్ఓ డివి రమణ, బిసి, ఎస్సీ కార్పొరేషన్ ల ఇడిలు జి.రాజారావు, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

---

## ఇబ్బంది లేకుండా ఎన్నికలు నిర్వహించండి

**మొదటి పేజీ తరువాయి**

గతేడాది మార్చిలో మొదలైంది. 2020 మార్చి 7న రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, పంచాయతీ ఎన్నికలు జరిపేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు మార్చి 7న నోటిఫికేషన్ విడుదల చేయగా, పురపాలక ఎన్నికలకు మార్చి 9న నోటిఫికేషన్ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు మార్చి 15న నోటిఫికేషన్ జారీ కావాల్సి ఉండగా.. అదే రోజు ఎన్నికల నిలిపివేతపై ఎస్ఈసీ నిర్ణయం ప్రకటించింది. కరోనా వ్యాప్తి కారణంగా ఎన్నికలు నిలిపివేస్తున్నట్టు ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ వెల్లడించారు. ఎస్ఈసీ నిర్ణయాన్ని ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి, కేసులు తక్కువగానే ఉన్నప్పటికీ ఎస్ఈసీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారంటూ సీఎం జగన్ సహా మంత్రులు, అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. ఎస్ఈసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టు గడప తొక్కింది. కరోనా పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల నిలిపివేతను సమర్థించింది. ఆ తర్వాత కొన్నాళ్లు అనూహ్యంగా ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్‌ను తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జస్టిస్ కనగరాజన్ ను ఎస్ఈసీగా నియమించింది. దీనిపై నిమ్మగడ్డ రమేశ్ కుమార్ న్యాయపోరాటం చేశారు. కొన్నాళ్ల పాటు ఈ విచారణ సాగగా.. చివరకు నిమ్మగడ్డ తొలగింపును న్యాయస్థానాలు తప్పుబట్టాయి. దీంతో తిరిగి నిమ్మగడ్డ రమేశ్ కుమార్‌ను ఎస్ఈసీగా ప్రభుత్వం నియమించింది.

ఎస్ఈసీగా తిరిగి బాధ్యతలు స్వీకరించిన నిమ్మగడ్డ హైకోర్టు ఆదేశాల మేరకు అక్టోబరు 28న స్థానిక ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీలతో వరుసల భేటీలు నిర్వహించారు. అనంతరం పార్టీల అభిప్రాయాలకు తన అభిప్రాయాన్ని జోడించి హైకోర్టుకు నివేదించారు. అక్టోబరు 27న రాష్ట్ర వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్‌లతో గంటలపాటు చర్చలు జరిపినట్టు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొవిడ్ విస్తృతి, తీసుకుంటున్న చర్యలపై చర్చించినట్టు వివరించారు. తమకు ప్రభుత్వం సహకారం అందించేలా ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై నవంబరు 3న హైకోర్టు విచారణ జరిపింది. ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం సహాయ, సహకారాలు అందించాలని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అనంతరం నవంబరు 17న స్థానిక ఎన్నికల విషయమై నిమ్మగడ్డ రమేశ్ కుమార్ స్పందించారు. ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నట్టు ఎస్ఈసీ స్పష్టం చేశారు. సన్నద్ధం కావాలని ప్రభుత్వానికి సూచించారు. నవంబరు 18న గవర్నర్ ను కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయమై ఎస్ఈసీ చర్చించారు. నవంబరు 18న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, డీపీవోలతో వీడియోకాన్ఫరెన్స్‌కు ఎస్ఈసీ ప్రయత్నించగా...అధికారులు హాజరు కాలేదు. కొవిడ్ వల్ల పంచాయతీ ఎన్నికలు సాధ్యం కాదని ఎస్ఈసీకి సీఎస్ లేఖ రాశారు. నవంబరు 19న మరోమారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రయత్నించగా..ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో చివరకు రద్దు చేశారు. నవంబరు 23న నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్నికి నిమ్మగడ్డ రమేశ్ కుమార్ మరోసారి లేఖ రాశారు. ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం సహకరించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీని తన లేఖతో జత చేసి పంపారు. అ దే సమయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదంటూ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో తీర్మానం చేసింది. ప్రభుత్వం తీర్మానం చేయడాన్ని తప్పుబడుతూ... గవర్నర్‌కు డిసెంబరు 5న ఎస్ఈసీ లేఖ రాశారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో డిసెంబరు 18న ఎస్ఈసీ హైకోర్టులోకోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం..ప్రభుత్వం తరపున ముగ్గురు అధికారులు ఎస్ఈసీ కలిసి చర్చించాలని, దానిపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. సంప్రదింపుల తర్వాత ఎన్నికల నిర్వహణపై హైకోర్టు నిర్ణయం తీసుకుంటుందని డిసెంబరు 23న కోర్టు తీర్పు ఇచ్చింది. ఉత్తర్వుల ప్రతులను డిసెంబరు 29న విడుదల చేసింది. ఉత్తర్వులు అందుకున్న మూడు రోజుల్లోపు ప్రభుత్వం నుంచి ముఖ్య కార్యదర్శి స్థాయి అధికారి ఎస్ఈసీని సంప్రదించాలని తెలిపింది. ఉత్తర్వుల ప్రతులను జనవరి 5న ప్రభుత్వం అందుకుంది, జనవరి 8న రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఎస్ఈసీ ని కలిశారు. రాష్ట్రంలో పరిస్థితులను వివరించారు. సమావేశం తర్వాత జనవరి 8న ఎస్ఈసీ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఎస్ఈసీ జారీ చేసిన నోటిఫికేషన్‌పై జనవరి 9న రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో సవాల్ చేసింది. జనవరి 11న విచారణ జరిపిన సింగిల్ జడ్జి .. ఎస్ఈసీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చారు. సింగిల్ జడ్జి ఇచ్చిన స్టేపై ఎస్ఈసీ.. డివిజన్ బెంచ్ ముందు రిట్ దాఖలు చేసింది. దీనిపై ఈనెల 18న హైకోర్టు విచారణ చేపట్టింది. రెండు రోజుల పాటు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పు రిజర్వులో ఉంచి ఇవాళ వెలువరించింది.

---

## దేవస్థానం కార్యనిర్వాహణాధికారి క్వార్టర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పర్వత



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల వద్ద దేవస్థానం కార్యనిర్వహణాధికారి నివాసం కొరకు నూతనంగా నిర్మించిన క్వార్టర్స్ ను బుధవారం ఉదయం ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్ మరియు దేవస్థానం అధికారులు,దేవస్థానం పాలక మండలి సభ్యులు,స్థానిక ఎస్సై రవికుమార్, అడిషనల్ ఎస్సై అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

---

## సోషల్ ఆడిట్ పారదర్శకంగా నిర్వహించాలి

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో గత ఏడాది ఉపాధి నిధుల ద్వారా నిర్వహించిన పనులపై సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. ఈ నేపథ్యంలోనే గురువారం ఉపాధి హామీ కార్యాలయంలో ఆమె సోషల్ ఆడిట్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో 25 పంచాయతీల పరిధిలో 2019 ఏప్రిల్ నుంచి 2020 మార్చి నెలాఖరు వరకు రూ.16.8 కోట్లతో వివిధ రకాల ఉపాధి పనులు చేపట్టారన్నారు. ఈ పనులు పారదర్శకంగా జరిగాయా లేదా అన్న విషయమై బుధవారం నుంచి సామాజిక తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖ పట్నం మర్రిపాలెం గ్రామానికి చెందిన బేతా.సుధాకర్ శ్రీమతి విద్య రూ.1,00,000/- విరాళం ను దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చే వడ్డీ తో జనవరి 29వ తేదీన బేతా.సుధాకర్ పేరున అన్నదానం జరిపించాలని కోరారు.ఈ సందర్భంగా పిఆర్వో కొండలరావు దాతలను అభినందించారు.

---

## 25వ తేదీన సత్యదేవుని హుండీలు లెక్కింపు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు 25-01-2021 న ఉదయం 7-30 ని.లకు లెక్కించుటకు సదరు సొమ్మును బ్యాంకు లో జమచేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయుడమైనది.

---

## అప్పన్న ను దర్శించుకున్న మంత్రి మేకపాటి గౌతంరెడ్డి



సింహచలం : శ్రీవరహాలక్ష్మీనృ సింహస్వామి వారిని దర్శించుకున్న అంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీ పరిశ్రమలశాఖా మంత్రి మేకపాటి గౌతంరెడ్డి. సింహగిరి కి వచ్చిన ఆయనకు ఆలయాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. మందుగా ఆయన సింహాచల క్షేత్ర పాలకుడు త్రిపురాంతకస్వామిని దర్శించుకున్నారు. అనంతరం అప్పన్నస్వామిని దర్శించుకున్నారు. బేడా మండపంలో మంత్రికి పండితులు వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం పలకగా, ఆలయ అదికారులు స్వామివారి చిత్రపటాన్ని , ప్రసాదాన్ని అందజేశారు.

---

## లబ్ధిదారులకు సంబంధించి
## గృహ నిర్మాణ ఆప్షన్ల వివరాలను, టిడ్కో లబ్ధిదారుల సమాచారం తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి



పెద్దాపురం : సచివాలయం నుండి ఇళ్ల పట్టా లబ్ధిదారునితో ఫోన్ లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ డి. మురళీధర్ రెడ్డి. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాను అందుకున్న లబ్ధిదారునితో జిల్లా కలెక్టర్ డి. మురళీధర్ రెడ్డి సచివాలయం నుండి ఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం పెద్దాపురం పట్టణం గౌరీకోనేరు 1,2 వార్డు సచివాలయాలను ఆర్డీవో ఎస్.మల్లిబాబు, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్రలతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో వార్డు వాలంటీర్ ఫోన్ ద్వారా పేదలందరికీ ఇళ్లు లో ఇంటి పట్టాను అందుకున్న లబ్ధిదారు లక్ష్మీకి ఫోన్ చేయగా ఆమె భర్తతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారు పేరు, సొంతిల్లు ఉన్నదా, ఏం పని చేస్తారు, అద్దె ఇంట్లో వుంటున్నారా, గృహ నిర్మాణానికి ఆప్షన్ ఇచ్చారా అని లక్ష్మి భర్తను అడుగగా సొంతిల్లు లేదని, ఇళ్ల పట్టా అందిందని, సూరంపాలెంలో వాలంటీర్ ప్లాటు చూపించారని, గృహ నిర్మాణానికి ప్రభుత్వమే కట్టించి ఇచ్చేలా ఆప్షన్ ఎంచుకోవడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం పేదలందరికీ ఇళ్లలో ఎంతమంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు కాబడినవి, ఎంతమందికి పట్టాలు పంపిణీ చేయబడినవి, ఎన్ని పట్టాలు పెండింగ్ లో వున్నవి, పెండింగ్ కు గల కారణాలు, డాష్ బోర్డు వివరాలను వార్డు సచివాలయ సెక్రటరీలను, వాలంటీర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగి ,18 సంవత్సరాలు నిండి వివాహం కాబడిన ప్రతీ ఒక్కరికీ ఇళ్ల పట్టాను మంజూరు చేయాలని తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారుల ఇళ్ల పట్టాలు ఎట్టి పరిస్థితుల్లోను వాలంటీర్ వద్ద ఉంచుకోవద్దని, లబ్ధిదారులకు ఫోన్ చేసి పట్టాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఇళ్ల పట్టాలకు సంబంధించి మంజూరు కాబడిన లబ్ధిదారుల వివరాలు, తిరస్కరణకు గురైన దరఖాస్తులు, తిరస్కరణకు గల కారణాలు, తదితర వివరాలను నూరు శాతం పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో నిత్యావసర సరుకుల పంపిణిలో నూతన శకం



## వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కురసాల కన్నబాబు



విశాఖపట్నం : రాష్ట్రంలో నిత్యావసర సరుకుల పంపిణిలో నూతన శకం ప్రారంభమైనదని వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. గురువారం నాడు రామకృష్ణా బీచ్ రోడ్డులో ఇంటింటికీ రేషను పంపిణీ కోసం 828 మొబైల్ వాహనాలను జిల్లా ఇన్ చార్జి మంత్రి కురసాల కన్నబాబు, పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మరియు జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సంధర్బంగా మంత్రి కన్నబాబు మాట్లాడుతూ "చెప్పాడంటే చేస్తాడంతే" అని అనిపించుకుంటున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. నాణ్యమైన సరుకులు ఇంటి ముంగిట్లోకి తీసుకెళ్లి ఇవ్వడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా విజయవంతంగా అమలు చేసి, ఇప్పుడు రాష్ట్రమంతటా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మనమందరం తినే నాణ్యమైన బియ్యాన్ని ప్రతి పేదవాడికి ఇంటి ముందు ఎలక్ట్రానిక్ తూనికయంత్రంలో ఖచ్చితమైన తూకంవేసి ఇవ్వాలని లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. రోజంతా కాయకష్టం చేసి మళ్లీ రేషను షాపు దగ్గరకు వెళ్లి, ఒక వేళ షాపు మూసి ఉంటే మళ్లీమళ్లీ తిరగడం పేదవాడికి ఎంత కష్టమో తెలుసుకున్నాం కాబట్టే ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. దీనివల్ల సమయం ఆదా, డబ్బులు ఆదా, రేషనుషాపు డీలర్ల వేధింపులు, మోసం అరికట్టేందుకు సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 18లక్షల మందికి లబ్ది చేకూరే విధంగా ఇంటి వద్దకే రేషను పంపిణీ చేస్తామని తెలిపారు. రూ.6 లక్షల విలువైన వాహనాలను ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన యువతకు కేవలం లబ్దిదారుని వాటా 10 శాతానికే సమకూర్చామని అన్నారు. విశాఖ జిల్లాలో రూ.50 కోట్ల విలువైన 828 మినీట్రక్కులను ఈరోజు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, ఎజెన్సీ ప్రాంతాలలోరేషను కోసం పదేపదే డీలరు వద్దకు తిరగడం చాలాయిబ్బందిగా ఉంటుందని, వారి కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. కుల,మత,వర్గాలకు అతీతంగా అవినీతిరహితంగా పరిపాలిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఉత్తమ ముఖ్యమంత్రిగా సర్వేలో మూడవ స్థానంలో నిలిచారని అన్నారు. 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసామని, 17 వేల వైఎస్ఆర్ జగనన్న కాలనీలు నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషను వ్యవస్థలో పెనుమార్పులు తీసుకు వచ్చిందని, దానివలన జిల్లాలో 12.50 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ వర్గాలకు చెందిన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసామని తెలిపారు. బ్యాంకు అధికారులు ముఖ్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా కు చెందిన ఎ.జి.ఎమ్. వై.వి.ఎస్.కె. రావు విశేషకృషి చేసారని వారిని అభినందిస్తున్నానని తెలిపారు. రెవిన్యూ, పౌర సరఫరాలు, ఎస్.సి., ఎస్.టి., బి.సి. కార్పొరేషన్ల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. జాయింటు కలక్టరు ఎం. వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మకమైన ఈ పథకం నిత్యావసర సరుకుల పంపిణీలో గుణాత్మకమార్పు తీసుకొస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, పెట్ల ఉమాశంకర గణేష్, కె. భాగ్యలక్ష్మి, శెట్టి ఫల్గుణ, గొల్ల బాబూరావు,యు.వి.కృష్ణమూర్తిరాజు, జి. అమర్ నాథ్, ఎ. అదీప్ రాజు, వాసుపల్లి గణేష్ కుమార్, డి.సి.సి.బి. చైర్మన్ సుకుమార వర్మ, జి.వి. యం .సి. కమీషనరు జి.సృజన, ఆర్.డి.ఒ. పెంచల కిషోర్, రెల్లి కార్పొరేషను చైర్మన్ మధుసూదన్, ఇతర జిల్లా ంఅధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.









## నగరంలో పలు వ్యాపార సముదాయాలపై
# విజిలెన్స్ దాడులు



విశాఖపట్నం : విశాఖ పలు వ్యాపార సముదాయాలపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు గురువారం దాడులు నిర్వహించారు .ఈమేరకు బిర్లా కూడలి వద్ద నున్న డీ మార్ట్ లో అదేవిదంగా ఆర్ .అండ్ .బి కూడలి , సిరిపురం వి.ఐ .పి రోడ్ వద్ద నున్న స్పెన్సర్స్ లో ఎకకాలంలో సోదాలు నిర్వహించారు. దాడులను విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదనపు ఎస్పీ జి.స్వరూప రాణి నేరుగా పర్యవేక్షించారు.

ఈసందర్బంగా ఆమే మాట్లడుతూ నగరంలో పలు వ్యాపార సముదాయల నిర్వహకులు కాలం చెల్లిన నిత్యవసర వస్తువులు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు వ్యాపార సముదాయల లో రెండు టీం లు గా ఏర్పడి దాడులు నిర్వహించమని పెర్కొన్నారు.

రెండు చోట్ల నిర్వహించిన సోదాల్లో కొన్ని నిత్యవసర వస్తువుల శ్యాంపిల్స్ లను స్వికరించి నాణ్యత పరిక్షలకు పంపించి నివేదిక ఆధారంగా చర్యలు చేపడుతామని తెలిపారు. సోదాల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పి అన్నెపు నర్సింహ మూర్తి , సి .ఐ తిరుపతిరావు, ఆహార భద్రత అదికారి కొటేశ్వరావు తదితరులు పాల్గున్నారు.









# పేదవాడి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న సీఎం జగన్



అనకాపల్లి : రాష్ట్రంలో పేద వాడి సొంత ఇంటిక కలను నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగమన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వైసీపీ నాయకులు దాడి రత్నాకర్ అన్నారు. పట్టణంలో 80వ వార్డు కార్పోరేట్ పరిధిలో ఇళ్ల పట్టాల కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఇళ్ల పట్టాల పత్రాలను ముందుగా పంపిణీ చేసారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పట్టాలు అందజేయడమే జరుగుతుందన్నారు. ఎవరికైనా అందకపోతే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇళ్ల పట్టాలతో పాటు రుణం కూడా అందించడం జరుగుతుందన్నారు.. పెదరామస్వామి ఆలయ ఆవరణలోజరిగిన ఈ కార్యక్రమంలో దాడి జయవీర్, కొణతాల భాస్కరరావు, కొణతాల నీలిమా, కొణతల సత్యనారాయణ మళ్ల రాజా కర్రీ శివుడు కర్రీ శ్రీమన్నారాయణ శిల్ప శెట్టి బాబి కర్రీ గణేష్ బొడ్డేడ శంకర్రావు కాండ్రేగుల కృష్ణ అప్పారావు మల్ల శ్రీను కర్రీ అప్పాజీ కోరిబిల్లి ఆరుద్ర పెంటకోట చిన్న కాండ్రేగుల అధికారులు జోనల్ కమీషనర్ శ్రీరామమూర్తి, వార్డు నాయకులు, కార్యకర్తలు, అర్.పి లు ,వాల్లెంటర్లు,సచివాలయం సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఇల్లు యొక్క లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● VIJAYABHANU - Visakhapatnam ●
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com